# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 1, జనవరి 2023 | 16 పేజీలు


## ఐనవోలు జాతర సమీక్షలో మంత్రి కొండా సురేఖ



16లో...

**ప్రభాతవార్త-బాలసముద్రం:** ఐలోని జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.అధికారుల పని తీరులో మార్పు రావాలని అన్నారు. జాతర ప్రాంగణంలో చెత్త చెదారం లేకుండా పరిశుభ్రతగా ఉండేలా చూడాలని అన్నారు.జాతరకు వచ్చే భక్తలు క్యూలైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. జాతరలో వృద్దులకు, మహిళలకు, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని అన్నారు...

# కొత్త హుషార్

- న్యూ ఇయర్ వేడుకలకు సన్నాహాలు
- కుటుంబ సభ్యులతో కలిసి కొందరు..
- స్నేహితులతో కలిపి ఇంకొందరు.. ఉత్సహాంగా వేడుకలు
- శృతిమించితే చర్యలుంటాయన్న ఎస్పీ అంబర్‌కిశోర్ ఝూ,
- డిసెంబర్ 31 రాత్రి వేడుకలపై పోలీసుల నజర్

**ప్రభాతవార్త, వరంగల్ :** 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024కు స్వాగతం పలికేందుకు జిల్లా వాసులు సిద్ధమయ్యారు. ఈ ఏడాది చివరి రోజు సందడిగా గడిపేందుకు ఇష్టపడుతున్నారు. కుటుంబ సభ్యుల ఆనందంగా గడిపేందకు వివిధ ఏర్పాట్లు చేసుకున్నారు. తమ కాలనీల్లోనే కేక్‌లు కట్ చేసి పటాకులు కల్చి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేలా ప్లాన్ చేసుకుంటున్నారు. అలాగే కొందరు పట్టణాలు శివార్లులోని ఫాంహౌస్‌లు, గెస్ట్ హౌస్, రిసార్టు వేదికలుగా చేసు కుంటు న్నారు. రెంట్టింపిన ఉత్సహంతో కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు ఉవ్విళ్లూ రుతున్నారు. ఈ ఏడాది చివరి రోజును అంతా కలిసి సందడిగా సాగనం పాలని పలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

**అపార్ట్‌మెంట్, గేటెడ్ కమ్యూనిటీల్లో..**

అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల్లో 2023 సంవత్సరానికి వేడుకగా వీడ్కోలు పలికేందుకు సిద్ధమవుతున్నారు. కేక్‌లు కోయడం, డ్యాన్స్‌తో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. భారీగా పటాకులు కాల్చి కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేలా ప్లాన్ చేశారు.

**కఠిన చర్యలు**

మరికొన్ని గంటల్లో 2023వ సంవత్సరం నుంచి కొత్త సంవత్సరం 2024కు స్వాగతం పలికేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 31 ఆదివారం రాత్రి చేసే సంబరాలు శృతిమించితే చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. మద్యం సేవించి రోడ్లపైకి వచ్చే వారికి జరిమానాతో పాటు వాహనం సీజ్‌చేసి జైలుకు పంపుతామన్నారు. అలాగే నిబంధనలు ధిక్కరించి డీజేలు, మైక్ సౌండ్‌లు వినిపిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలో వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝూ ఇప్పటికే అధికారులకు, సిబ్బంది సెల్ కాన్ఫరెన్స్‌లో పక్కా ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో 102 చోట్ల డ్రంకెన్‌డ్రైవ్ పాయి ంట్లు ఏర్పాటు చేశా మని తెలి పారు. ప్రశాంత వాత వరణ ంలో పాత సంవ త్సరానికి స్వస్తి పలికి కొత్త సంవ త్సరం వేడుకలు జరు పుకో వాలని సూచించారు.

వివరాలు 2లో..



# రోగులకు మెరుగైన..... సేవలు అందించాలి

16 పేజీలో...



- రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ
- ఎంజీఎంలో సమీక్ష సమావేశం

**ప్రభాతవార్త, వరంగల్ :** వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. ఆదివారం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి వైద్య, విద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజారోగ్య రక్షణ ధ్యేయంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. కోవిడ్ వ్యాప్తి దృష్టిలో పెట్టుకుని ఎంజీఎంలో నివారణ చర్యలకు వైద్యులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. డిసెంబర్ 21వ తేదీ నుంచి 170 కోవిడ్ వైద్య పరీక్షలు నిర్వహించగా, 29 మందికి పాజిటివ్ వచ్చిందన్నారు. ఇందులో 10 మంది రోగులు ఆస్పత్రిలో చేరి ఇద్దరు డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. గతంలో పోలిస్తే కోవిడ్ వ్యాధికి ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. అలాగని నిర్లక్ష్యం వహించకూడదని, కోవిడ్ నిబందనలు పాటించాలని సూచించారు. ఆస్పత్రిలో 100 ఆక్సిజన్ బెడ్స్, మూడు ఆక్సిజన్ ట్యాంకులు సిద్ధంగా ఉంచామన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరాతో పాటు ప్రత్యా మ్నాయంగా ఐదు జనరేటర్లు అందు బాటులో ఉన్నట్లు వెల్లడించారు. ఆస్పత్రిలో 14 ఆపరేషన్ థియేటర్లలో మూడు పనిచేయడం లేదని, వాటిని తొలగించి పేషంట్ల అటెండెంట్‌ల కోసం షెడ్స్, టాయిలెట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. టీఎస్ఎంఐడీసీ ద్వారా ఆస్పత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులో

# ఐలోని జాతర విజయవంతానికి ఏర్పాట్లు

వివరాలు 2లో..

- ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..
- ప్లాస్టిక్ వాడకాన్ని నివారించండి..
- అతిక్రమించిన వ్యాపారస్తులకు ఫైన్ వేయండి
- దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ జాతర నిర్వహణపై మంత్రి సమీక్ష..

**ఐనవోలు,డిసెంబర్31,ప్రభాతవార్త** ప్రముఖ శైవక్షేత్రమైన ఐలోని శ్రీమల్లికార్జునస్వామి

# ఐలోని జాతర విజయవంతానికి ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి :**
విజయవంతం చేయడానికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని దేవాదా యశాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీమల్లి కార్జునస్వామి దేవాలయాన్ని మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ఆలయ పూజారులు ఆలయ సాం ప్రదాయంప్రకారం ఆహ్వానించారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన నిర్వహించిన 2024 సంవత్సర జాతర బ్రహ్మోత్సవాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం కోసం కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ నుండి శాశ్వత మరుగుదొడ్లు, డార్మెంటరీ, కళ్యాణ మండపం నిర్మించాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. అలాగే ఐనవోలు నుండి ఇల్లంద గ్రామం వరకు ఏర్పడ్డ రహదారి గుంతలకు మర మ్మతులు చేయాలని కుడా ప్లానింగ్ అధికారి అజిత్‌రెడ్డికి చెప్పారు. ఆలయ ఆవరణంలో కుడా నుండి



ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లకు మరమ్మతులు చేయకుండా కొత్తవి పెట్టాలని ఆదేశి ంచారు. గ్రామ పంచాయితీల నుండి 180మంది పారిశుధ్య కార్మికులు, 35మంది పంచాయితీ కార్యదర్శులను నియమించి నోడల్ అఫీసర్లుగా ఎంపిడీవో, ఎంపివోలు కేటాయిస్తామని డిపివో జగదీశ్వర్



చెప్పారు. పారిశుధ్యం తరలింపు కోసం 8 ట్రాక్టర్లను కేటాయిస్తామన్నారు. భక్తుల కోసం ట్యాంకర్ల ద్వారా మినరల్ వాటర్ సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ సంబంధిత అధికారికి సూచించారు. ఆయా శాఖల అధికారులతో సమీ క్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మేడారం జాతర ఉన్నందున భక్తులరద్దీ పెరిగే అవకాశంఉందని అందుకు తగి నట్టుగా పూర్తిస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండి కృషి చేయాలన్నారు. గతంకు భిన్నంగా జాతర నిర్వహణ ఉండాలని ఆలయ ఆవరణంలో ప్లాస్టిక్ వాడకాన్ని నివారించే విధంగా దుకాణ దారులకు ఆదేశాలు ఇచ్చి వారి హద్దులను నిర్ణయించా లన్నారు. అతిక్రమించిన వ్యాపా రస్తులకు ఫైన్ వేయాలని ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. వృద్దులు, గర్భిణీలు, వికలాంగులకు ప్రత్యేక దర్శన క్యూలైన్లను ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ స్థలల్లో లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగ రాజు మాటా ్లడుతూ జాతర విజయ వంతంలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జాతరను విజయ వంతం చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరా ములు, ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డిసిపి రవీందర్, ఏసిపి సతీష్‌కుమార్, డిసివో శ్రీకాంత్, ఏసి సునీత, స్థానిక సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఎంపీటీసీ కొత్తూరి కల్పన, ఈఈ శంకరయ్య, డిపిఓ జగదీశ్వర్, డిఎం అండ్ హెచ్ఓ సాంబశివరావు, ఆర్‌డిఓ రమేష్, ఎంపీడీవో వెంకటరమణ, తహశీల్దార్ విక్రమ్ కుమార్,



ఎంపీవో రఘుపతిరెడ్డి, ఎంపీటీసీ జెట్ట బోయిన లక్ష్మి, ఆలయ సిబ్బంది, నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా గణపతి, సుబ్రహ్మణ్యం, అయ్యప్పస్వామికి పూజలు

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
మెట్‌పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో కాంగ్రెస్ డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆదివారం పడిపూజ వైభంగా నిర్వహించారు. కేరళ మళయాళ తాంత్రి సంజీవన్ నంబుద్రి తాంత్రిక విధానంలో గణపతి, సుబ్రహ్మణ్యం, శంకు, దివ్యపదునెట్టబడి పూజలు చేసి అయ్యప్ప స్వామి వారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామి వారికి అష్టోత్తరపూజలు నిర్వహించారు. అనంతరం 18మెట్లు వెలిగించి నక్షత్ర హారతి ఇచ్చారు. స్వాముల భజన కీర్తనలు అలరించాయి.



స్వామియే శరణం అయ్యప్ప, స్వామి శరణం అయ్యప్ప...స్వామి శరణం అయ్యప్ప అంటూ వేటతుల్లి ఆడారు. అనంతరం భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కాంగ్రెస్ నాయకులు దుద్దిల శ్రీనివాస్, జెట్టి లింగం, అల్లూరి మహేందర్‌రెడ్డి, బెజ్జారపు శ్రీనివాస్, గురుస్వాములు మంత్రి అంజయ్య, గంగుల వివేక్, ప్రవీణ్, రమేష్, అంకతి భరత్, రుత్త నారాయణ, మారుతి, కోట బుచ్చి గంగాధర్, చింతల నారాయణ, కూస గోవర్ధన్, చౌడల సంజీవ్, హరీస్, లక్ష్మణ్, రాము, నరేందర్, కూన రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలకు బయలుదేరిన శ్రీఅయ్యప్పస్వాములు

**కోరుట్ల, ప్రభాతవార్త**
పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో ఉదయం 5గంటలకు శ్రీకంఠేశ్వర సేవాసమితి గురుస్వామి సాయిరాంగోపాల్ ఆధ్వర్యంలో సుమారు 15మంది అయ్యప్పస్వాములు ఆదివారం ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీఅయ్యప్పస్వామి మూలవిరాట్టు పంచామృతాభిషేకాలు, అభిషేకార్చనలు, ఫల, పుష్ప అభిషేకాలు చేపట్టారు. శ్రీఅయ్యప్పస్వామి ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ



గురుస్వామి అయ్యప్పస్వాములకు ఇరుమడిలు కట్టించి, క్షేమంగా బయలుదేరి శ్రీఅయ్యప్పస్వామిని దర్శించుకొని ఆనందంగా తిరిగి రావాలని దీవించారు. అనంతరం స్వాములకు, భక్తులకు తీం ర్థప్రసాదాలు అందజేశారు. 15మంది అయ్యప్పస్వాముల వెంట పట్టణంతో పాటూ పలు మండ లాలకు చెందిన 20మందికి పైగా భక్తులు ఆర్టీసీ బస్సులో వరంగల్‌కు చేరుకొని రైలు ద్వారా శబరిమలకు తరలివెళ్లారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
గల్ఫ్ దేశంలో ఆనారోగ్యం పాలై గొట్టిపడుత రాజు ఇటీవల స్వదేశానికి తిరిగి రాగా అతడి ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న లయన్స్‌క్లబ్ సభ్యులు ఆర్థిక సాయంను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ రీజినియల్ చైర్మెన్ శివ శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, రీజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, సభ్యులు రామకృష్ణ, మార్గం రాజేశ్వర్, స్యాతం సురేష్‌రెడ్డి, కనుక నరేష్, ధనుష్, లింగస్వామి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయోధ్య రాముడి పూజిత అక్షింతల శోభయాత్ర

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



మండలంలోని రామలచ్చక్కపేట గ్రామంలో శ్రీరాముడి అక్షింతలు, సీతారామ ఊరేగింపు శోభయాత్ర శనివారంరాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ రామ భక్తులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయం నుండి ఊరేగింపుగా వెళ్ళి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య రాముల వారి గుడి నిర్మాణం, సీతారాముల చరితను తెలిపే డిజె పాటలతో రామనామ స్మరణతో గ్రామంలో వీధి వీధినా శోభయాత్ర నిర్వహించగా భక్తులు నృత్యాలు చేస్తూ గ్రామ ప్రజలు రాముని ఉత్సవ విగ్రహాలను, పూజిత అక్షింతలను దర్శనం చేసుకున్నారు. కాగా గ్రామ శివాలయంలో 108 సార్లు శ్రీరామ శ్రీకృష్ణ పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం చేసి స్వామి వారి ఆశీర్వచనం పొందారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బెల్లం చేరాలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బెల్లంచేరాలు ఆదివారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్ మండ లంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే ఎంతటివారైన కఠిన చర్యలు తప్పవని, అసాఘిక కార్య క్రమాలు, జూదం, అక్రమ గంజాయి తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.

# అతి వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దు

**నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణంలో స్థానిక సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐలు చరణ్, రాజులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ, ద్విచక్ర పై వేళ్లే వాహన దారు లకు అవగాహన కల్పిస్తూ అతి వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. కానిస్టేబుల్‌లు రమేష్, మహేష్, శ్రీనివాస్ మరియు హోంగార్డులు పాల్గొన్నారు.

# వృద్దులపై దాడులు అమానుషం

## సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో వయో వృద్దులపై జరు గుతున్న పాశవిక దాడులు అమా నుషమని తెలం గాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధులపై పాశవిక దాడులు నిరాదరణ, ఆత్మహత్యలు అమానుషం అనే అంశంపై జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్‌సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంలో సదస్సు నిర్వహించారు.

# ఆర్టీసీ బస్సు డీసీఎం వ్యాన్ ఢీ..

**-వ్యాన్ డ్రైవర్ ప్రేమ్ కుమార్ మృతి -ఆర్టీసీ డ్రైవర్‌తో పాటు ప్రయాణీకులకు గాయాలు**

**రేగొండ, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

ఆర్టీసీ బస్సు కారోగ్య వ్యాన్ ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కొత్తపల్లి బి గ్రామ సమీపంలో జరిగింది. రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం తెల్లవారుజామున ఫ్లిప్కార్ట్ సంస్థకు చెందిన కారోగ్య వ్యాన్ కరీంనగర్ నుండి భూపాలపల్లికి వెళ్తుంది. ఈక్రమంలో భూపాలపల్లి నుండి హన్మకొండ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో కార్గో వ్యాన్ డ్రైవర్ ఈర్ల ప్రేమ్ కుమార్(29) అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్ వీరబోయిన రమేష్‌కు తీవ్ర గాయాలు కాగా బస్సులో ఉన్న కండక్టర్‌తో పాటు పలువురి ప్రయాణీకులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయాలపాలైన భాదితులను 108ద్వారా ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్



మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన వ్యాన్ డ్రైవర్ ప్రేమ్ కుమార్ సోదరుడు ఈర్ల రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుడు ప్రేమ్ కుమార్‌కు తల్లిదండ్రులు ఉన్నారు. రోడ్డు ప్రమాదానికి కారణం పొగమంచు కురవడమేనని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# మతి భ్రమించి మాట్లాడుతుండు...

**- విలీన గ్రామాల ప్రజలకు కెటిఆర్ క్షమాపణ చెప్పాలి - వస్త్ర పరిశ్రమకు పూర్వ వైభవం తెస్తాం - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి**




**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 31, ప్రభాతవార్త ః**

అధికారం కోల్పోయి మతి భ్రమించి కెటిఆర్ మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విలీన గ్రామాల ప్రజలు అనేక ఆందోళనలు నిర్వహించినా పట్టించుకోకుండ ఇక్కడ ఉన్న అనుచరుల మాటలు విని ఏడు గ్రామాలను సిరిసిల్ల మున్సిపల్‌లో విలీనం చేశారని చెప్పారు. చాల మంది గ్రామాల ప్రజలు విలీనం వద్దంటూ కోర్టుకు వెల్లి స్టే తెచ్చినా వెకెట్ చేయించి బలవంతంగా ప్రజల అబిప్రాయాలకు వ్యతిరేకంగా మున్సిపల్‌లో కలిపారని వివరించారు. ఈ గ్రామాల ప్రజలు ఉపాది హామీ పథకం కోల్పోయి ఉపాది కోల్పోయారని తెలిపారు. వీటన్నింటికి కెటిఆర్ ఎలాంటి క్షమాపణ చెప్పకుండ ఎన్నికల ముందు కెకె హామీ ఇచ్చిండని మున్సిపాలిటీలో తీర్మాణాన్ని చేయిస్తే చిత్తశుద్ధి చాటుకున్నట్లు కాదన్నారు. ఎన్నికల్లో బాగంగా హామీ ఇచ్చామని తాను ఓడిపోయినప్పటికి అధి కారంలో ఉన్నామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని తెలిపారు. విలీన గ్రామాల తీర్మాణంతో పాటు మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై తీర్మాణం చేస్తే బాగుండేదని ఎద్దెవా చేశారు. ఆరు గ్యారంటీలను తమ ప్రభుత్వం అమలు చేస్తుంద న్నారు. ఆటోవాల సమస్య లను పరిష్కరిస్తామని తప్ప కుండ ఏడాదికి 12 వేలు ఇస్తామని చెప్పడం జరిగింద న్నారు. మహిళలకు ఉచిత ప్రయాణంతో రద్దీ పెరిగిందని అవసరాలను అనుగుణంగా బస్సులను పెంచుతామని రవాణా శాఖ మంత్రి చెప్పడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాటలు ప్రజలు పట్టించుకునే పరిస్థితిలో లేరని తెలిపారు. కెటిఆర్ అధికారంలో ఉన్నపుడు ఎందుకు గ్రామ పంచాయితీలుగా మార్చలేదని కెకె ప్రశ్నించారు. పాలిస్టర్, కాటన్ పరిశ్రమను, కార్మికులను ఆదుకుంటూ సిరిసిల్లకు పూర్వ వైభవం తెస్తామని తెలిపారు. అధికారంలో ఉండగా బతుకమ్మ చీరల డబ్బులు కెటిఆర్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాజకీయంగా వాడుకోవడానికి బిల్లుల పేరుతో వ్యాపారులను బ్లాక్ మెయిల్ చేసి ఓట్లు దండుకోవడానికి ప్రయత్నించాడని ద్వజమెత్తారు. సిరిసిల్ల ప్రాంతంలోని పద్మశాలీ బిడ్డలపై ప్రేమ ఉంటే డబ్బులను ఎందు ఇవ్వలేదో తెలుపాలని డిమాండ్ చేశారు. 200 యూనిట్ల గురించి ఎలాంటి ఆందోళన వద్దని అర్హులందరికి అమలు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ అభివృద్ధికి కెటిఆర్ సలహాలు ఇవ్వాలని కోరుతున్నా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. తమది ప్రజా పాలన అని గడీల పాలన కాదని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు అందరికి సమ న్యాయం చేశామని తెలిపారు. కెటిఆర్ ఎన్నికల్లో అక్రమాల ద్వారా గెలిచారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి కొద్ది రోజులు కాలేదని బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలతో తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని మండిపడ్డారు. మంచి సలహాలు ఇస్తే స్వీకరిస్తామని చిల్లర విషయాలు మానుకోవాలని కెటిఆర్‌కు హితవు పలికారు. పదవులు పోగానే మతి భ్రమించి మాట్లాడవద్దన్నారు. ఈ సమావేశంలో పట్టణ అద్యక్షుడు చొప్పదండి ప్రకాష్, , నాయకులు మ్యాన ప్రసాద్, ఆకునూరి బాలరాజు, గడ్డం నర్సయ్య, వైద్య శివప్రసాద్, ఎల్లె లక్ష్మినారాయణ, గొనె ఎల్లప్ప, మహ్మద్ ముస్తాపా, దుబాల వెంకటేశం, స్వర్గం రాజు, తంగళపల్లి మండల అద్యక్షులు టోని తదితరులు పాల్గొన్నారు.

**- కెకె సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన చేరాల శ్రీనివాస్**

బిఆర్ఎస్ నాయకులు చేరాల శ్రీనివాస్ కెకె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీనివాస్‌కు పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# రుద్రంగిలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే

**రుదంగి ప్రభాతవార్త :**

రుద్రంగి మండల కేంద్రంలోని లక్ష్మీ నరసిహ స్వామి, అయ్యప్ప, పెద్దమ్మతల్లి, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకోవడం జరిగిం దన్నారు. త్వరలోనే మండలంలోని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం రుద్రంగి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులను శాలువతో ఘనంగా సత్కరించి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తర్రె ప్రభలతమనోహర్, నాయకులు బైరి గంగమల్లయ్య, మోహన్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్, ఇప్ప మహేష్, అభిలాష్, యాదయ్య,



లచ్చిరెడ్డి, నారాయణ, గంగాధర్, వెంకటేష్, మనోజ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# రుద్రంగి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**రుదంగి ప్రభాతవార్త :**

రుద్రంగి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గంను ఆదివారం క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా నంద్యాడపు అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా కూర్మచాలం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా పోగుల మోహన్, కోశాధికారిగా తుమ్మనపెల్లి శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. సందర్భంగా నూతన అధ్యక్షుడు నంద్యాడపు అంజయ్య మాట్లాడుతూ ప్రజల, పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి ప్రెస్‌క్లబ్ సభ్యులు దేశవేణి ధర్మేష్, బింగిశెట్టి వెంకటేష్, ఎలిగేటి సూర్యకిరణ్, సుడిగెపు పరుశురాం, ఎలిగేటి ప్రదీప్, పడాల రమణ, పత్తిపాక నగరాజులు ఉన్నారు.

# రత్నాపూర్‌లో గీత కార్మికునికి తీవ్ర గాయాలు



**రామగిరి-ప్రభాతవార్త**

మండలంలోని రత్నాపూర్ గ్రామంలో తాటి చెట్టు నుండి పడి ముక్కెర లక్ష్మణ్ గౌడ్(40) అనే గీత కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం ఉదయం తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న సమయంలో ప్రమాదవ శాత్తు మోకు జారి చెట్టు పైనుండి కింద పడ్డాడు. తీవ్ర గాయాలతో ఉన్న అతన్ని ఆ పక్కనే ఉన్న గీత కార్మికులు కెక్కర్ల సమ్మయ్య గౌడ్, ముక్కెర ఓదెలు గౌడ్, పొలం వద్ద పని చేసుకుంటున్న రైతులు జక్కుల రాజయ్య, మేకల రవి, పొనకంటి రాజయ్య లు గమనించి అతన్ని హాస్పిటల్ కు తరలించారు. గీత కార్మికుడు గోదావరిఖని సర్కారు దవాఖానాలో చికిత్స పొందుతున్నాడు. ప్రభుత్వ పరంగా ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ పల్లె ప్రతిమ, ఎంపీటీసి, ఉప సర్పంచ్ కోరారు.

# రేండ్ల సనత్‌ను సన్మానించిన బీజేపి నాయకులు



**రామగిరి-ప్రభాతవార్త**

ప్రముఖ పారిశ్రామిక వేత్త, బీజేపి సీనియర్ నాయకులు, 2018 మంథని నియోజకవర్గ బీజేపి ఎంఎల్ఎ కాంటెస్టెడ్ అభ్యర్థి రేండ్ల సనత్ కుమార్ ఆదివారం మంచిర్యాల్ లో జరిగిన పలు వివాహ కార్యక్రామాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన బీజేపి జిల్లా నాయకులు ఆకుల శశికుమార్, మాజీ రామగిరి మండల ప్రదాన కార్యదర్శి బండి రంజిత్ కుమార్, మరపెల్లి శ్రీనివాస్, ఆకుల కుమార్, చెన్నూరి రమేష్, ఓడ్నాల మహేష్, మిరాల రాజు.

# సమస్యల వలయం నుండి.. సౌకర్యాల కల్పనకు కృషి

**-అభివృద్ధి బాటలు వేశాం..ఆశీర్వదించండి -సర్పంచ్ బెల్లంకొండ మాధవి-శ్యామ్‌సుందర్ రెడ్డి**



**మొగుళ్ళపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త ః** హామీలన్ని అమలు చేశాం..అభివృద్ధిలో గ్రామాన్ని ఆదర్శంగా నిలిపాం.నాడు అభివృద్ధికి అమడ దూరంలో ఉన్న గ్రామాన్ని నేడు ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్ది అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందన్నారు.మండలంలోని వేములపల్లి సర్పంచ్ బెల్లంకొండ మాదవి శ్యామ్ సుందర్ రెడ్డి,ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తికావస్తున్న సందర్భంగా పంచాయతిలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు, నిదుల మంజురు,గ్రామాన్ని అగ్రగామిగా నిలిచేలా చేపట్టిన పనులు తదితర అంశాలపై సమగ్ర -కథనం వారి మాటాల్లో....

**సమస్యల స్వాగత తోరణాలు..**

గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టే నాటికి గ్రామంలో అభివృద్ధి ఏక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందనంగా ఉంది.సమస్యల స్వాగత తోరణాలు..స్వాగతం పలికాయి. సమస్యల పరిష్కారాల కోసం,గ్రామ రూపు రేఖలు మార్చుడానికి కంకణం కట్టుకొని,ప్రణాళిక బద్దంగా ఒక్కో సమస్యకు పరిష్కారం చూపుతూ, సుమారు కోటి ఆరవై లక్షల నిదులతో సమస్యల వలయం నుండి సౌకర్యాల కల్పనకు కృషి చేయడం జరిగిందన్నారు.

**-పటిష్టమైన డ్రైనేజీ నిర్మాణం..**

వర్షకాలంలో ఇళ్ళలోకి వర్షపు నీరు చేరి పలు కాలనీల ప్రజలు ఇబ్బందులకు గురయ్యేవారు. కాలనీల్లో నిలిచిన వర్షపు నీరు బయటకు వెళ్ళడానికి మార్గం లేని పరిస్దితి ఉండేది.దీంతో వరద నీటి సమస్యకు బృహత్ ప్రణాళికను సిద్ధం చేసి వరద ముంపుకు గురయ్యే కాలనీలకు రక్షణ కలిపించి,శాశ్వత పరిష్కారం కోసం పటిష్టమైన డ్రైనేజీ నిర్మాణం చేసి,వర్షపు నీరు,మురుగు నీరు బయటకు వెళ్ళడానికి మార్గం సుగమం చేయడం జరిగిందని.ఎన్నో ఏళ్ళగా పరిష్కారానికి నోచుకోని సమస్యకు,ప్రత్యేక చోరవ తీసుకొని శాశ్వత పరిష్కారం చేయడం జరిగిందన్నారు.

**-అంతర్గత రోడ్లను అద్దంలా...**

గ్రామంలోని అంతర్గత రోడ్లు పిచ్చి మొక్కలతో అధ్వానంగా ఉండేవి,రాత్రి పూట రహదారి పై వెళ్ళాంటే బయంగా వుండేది. అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం ప్రత్యేక శ్రద్ద కనబర్చి,అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి సహకారంతో గ్రామంలోని మట్టి రోడ్లను సి.సి రోడ్లు గా మార్చుడం జరిగిందని,అద్వానంగా ఉన్న రోడ్లను అద్దంగా తీర్చిదిద్ది అంతర్గత రోడ్ల సమస్యలను అదిగమించడం జరిగిందన్నారు.

**-నూతన పంచాయతీ భవనం...**

గ్రామ పంచాయతీ భవనానికి సరైన భవనం లేకా,పాలక వర్గ సమావేశాలు,ఇతర కార్యక్రమాల నిర్వహణ కోసం ఇబ్బందులు పడుతూ ఉండేది. ఎన్నో పాలక వర్గాలు మారిన పంచాయతీ భవనానికి మోక్షం కలగలేదు.మాజీ ఎమ్మెల్యే గండ్ర దృష్టికి పంచాయతి భవనం సమస్యలను తీసుకువెళ్ళగా,వెనువెంటనే స్పందించి నూతన భవనాన్ని మంజురు చేశారు.మంజురు అయిన భవనాన్ని అనతి కాలంలోనే నిర్మించి అందుభాటులోకి తేవడం జరిగిందన్నారు.ఎన్నో పాలక వర్గాలు చేయని పనిని పూర్తి చేసి,గ్రామ ప్రజలచే మన్నలు పొంది,గ్రామ చరిత్రలో ఒక మైలురాయిగా నిలవడం జరిగింది.

**-ఐదు సంవత్సరాలో అగ్రగామిగా.....**

ఐదు సంవత్సరాలపాటు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ,సమస్యలకు శాశ్వతమైన పరిష్కారాలు చేయడం జరిగింది.అబివృద్ది కార్యక్రమాలు ఏక్కడ అగకుండా అవసరమైన నిదులను సమకూర్చుకుంటూ,ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి అబివృద్దిలో అగ్రభాగాన గ్రామాన్ని నిలపడం జరిగింది.అలాగే గ్రామంలో సెంట్రల్ లైటింగ్, స్వంత డబ్బులతో పాటు, దాతల సహకారంతో సిసి కెమెరాలు,వాటర్ ప్లాంట్, గ్రామంలో ఇతరతర సామాజిక కార్యక్రమాలు చేపడుతూ అను నిత్యం గ్రామాబివృద్ది ద్యేయంగా పనిచేస్తూ గ్రామమే దేవాలయం. .ప్రజలే దేవుళ్ళలాగా భావించి, సర్పంచ్‌గా కాకుండా ప్రతి ఇంటిలో వారి కుటుంభ సభ్యురాలిగా, వారికి ఒక తోబుట్టువుగా, అపత్కాకాలంలో అండగా ఉంటూ పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాశీర్వాధంతో వచ్చే పంచాయతీ ఎన్నికల్లో విజయం సాదించడం జరుగుతుందని,అబివృద్దికి పట్టం కట్టడానికి, అన్ని వర్గాల ప్రజలు సిద్దంగా ఉన్నారు. మరో మారు విజయ ఢంకా మోగిస్తాం.




## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

**ఎస్సై రేఖ అశోక్**



**వెంకటాపురం(నూగూరు),డిశంబర్31,ప్రభాతవార్త:** మండల పరిధిలో నిర్వహిస్తున్న ఇసుకరీచ్‌లకి వస్తున్న లారీలు నిబంధనలు పాటించాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని ఎస్సై రేఖ అశోక్ అన్నారు.శనివారం సాయత్రం వాహనాలు తనీఖీలు నిర్వహిస్తుండగా అతివేగం,అజాగ్రత్త,ఒవర్‌లోడ్‌తో వస్తున్న లారీలని గుర్తించాం అని నిబంధనలు అతిక్రమించిన లారీలను అదుపులోకి తీసుకోని పంచుల సమక్షంలో తనీఖీలు చేయగా డిడి ప్రకారం ఉండాల్సిన దానికి కంటే అధిక లోడ్‌తో వెళ్లున్నట్లు గుర్తించించాం అని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా అని తనీఖీల్లో పట్టుబడ్డ లారీలు చర్ల మండలంలో సుబ్బంపేట,వెంకటాపురం మండలంలో కోండాపురం,మొర్రవానిగూడెం ఇసుక రీచ్‌లకి సంబందించినవిగా గుర్తించాం అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక కంటే ఎవరైన అధికంగా తరలిస్తే శాఖాపరమైెన చర్యలు తీసుకుంటాం అన్నారు.

## మృతుని కుటుంబానికి తోటి వైద్యుల ఆర్థిక సహాయం

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు ఐరెని జితేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న మండల ఆర్ఎంపి ల వైద్య సంఘం ఆదివారం ఆ గ్రామానికి చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం తాత్కాలిక ఖర్చుల నిమిత్తం 35వేలు ఆర్థిక సహాయం అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపిల సంఘం అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి, నర్సింహా రాజు, ప్రభాకర్ రెడ్డి, సమ్మయ్య, శ్రీను, రాజు, రాజయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## స్ప్రేయింగ్ కిట్ పై ట్రైల్స్ నిర్వహించిన అగ్రికల్చర్ విద్యార్థులు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో మల్లారెడ్డి అగ్రికల్చర్ విద్యార్థులు రైతులకు జమ్మికుంట కెవికె (ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం) సెంటర్ నుంచి ఇవ్వబడిన " స్ప్రేయింగ్ కిట్ " పై ట్రైల్స్ నిర్వహించారు. ఈ స్ప్రేయింగ్ కిట్ పిజెటిఎస్ఏయు(ఏఐసిఆర్పి) (ప్రొఫెసర్ జై శంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటి ) హైదరాబాద్ వారు రైతుల రక్షణ కొరకు తయారు చేసి కెవికె జమ్మికుంట ట్రైల్స్ కొరకు పంపారు. అగ్రికల్చర్ విద్యార్థులు, రైతులు పొలాలలో రసాయనాలు చల్లే సమయంలో వారి సహకారంతో స్ప్రేయింగ్ కిట్ ధరించామని, కిట్ ఉపయోగం మీద ట్రైల్స్ నిర్వహించారు. మన దేశంలో చాలా మంది రైతులు రసాయనాలు చల్లే సమయంలో రసాయనాలు వారి మీద పడి ప్రాణం పోయిన సంఘటనలు మనందరికి తెలిసిందే. ఈ కిట్ రైతులు రసాయనాలు చల్లే సమయంలో వారికి హానీ జరగకుండా కాపాడుతుంది. ఈ కిట్ ట్రైల్స్ ముగిసిన తర్వాత కిట్ మీద రైతుల యొక్క అభిప్రాయం విద్యార్థులు తెలుసుకోని కెవికె కి తెలియపరచాలని తెలిపారు. ఈ కిట్ పై ఇంకా ట్రైల్స్ జరుగుతున్నాయి. ఈ కిట్ మార్కెట్ లో అందుబాటులోకి రావడానికి ఇంకా సమయం పడుతుందని కెవికె సభ్యురాలు గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఏ. ప్రశాంతి తెలిపారు.

# వాచ్‌మెన్ రాంబాయమ్మ జీవితం ఆదర్శప్రాయం

**-ఏటూరునాగారం డిడి పోచం, ఏటీడిఓ దేశీరాం**



**కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త** రాంబాయి వాచ్‌మెన్ జీవితం ఫోర్త్‌క్లాస్ సిబ్బందికి ఆదర్శప్రాయమని ఏటూరునాగారం డిడి పోచం, ఏటీడిఓ (ములుగు, భూపాలపల్లి) దేశీరామ్ అన్నారు. కాటారం మండలంలోని మేడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వర్తించిన దయ్యం రాంబాయమ్మ ఆదివారం పదవి విరమణ పొందారు. కాగా ఇట్టి కార్యక్రమానికి ఏటీడిఓ దేశీరామ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏసియంఓ రవిశంకర్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాంబాయమ్మ విధి నిర్వహణలో అంకిత భావం ఆచరణీయం పలువురి సిబ్బందికి ఆదర్శప్రాయం అని అన్నారు. వారి శేషజీవితం బాగుండాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. ప్రాథమిక ఉపాధ్యాయులు రాంబాయమ్మను గజమాల, శాలువతో సత్కరించి అభినందన పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా అతిధులు, రాంబాయమ్మ కుటుంబ సభ్యులు పాల్గొని సత్కరించారు. రాములు, కిష్టయ్య, సిఆర్‌టియు అధ్యక్షులు జైపాల్, జితేందర్ నాయక్, ఆదివాసి నాయకులు కుడిమేత సమ్మయ్య, తులసీరామ్, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన రమేష్, నాగేంద్రలు రాంబాయమ్మను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రమ, దివ్యశ్రీ, శైలజ, శిరీష, పూర్ణ చంద్రశేఖర్, వీరన్న, సంపత్, పురుషోత్తం, రమ, రజిత పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

**-రూ.21,116లు విరాళాన్ని అందించిన రావికంటి అశోక్ దంపతులు**



**కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త** కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా విరాళంగా రావికంటి రమాదేవి-అశోక్ దంపతులు రూ. 21,116లను అందజేశారు. ఈసంద ర్భంగా ఆలయ పున:నిర్మాణ కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపి వారిని శాలువాతో ఘనంగా సన్మానించజేశారు. ఈకార్యక్రమంలో కొట్టె శ్రీహరి, కొట్టె జనార్ధన్, గౌరోజు చిన్న రామన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కె.రాజిరెడ్డికి ఘనంగా సన్మానం



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 31 ప్రభాతవార్త :**

కేయూలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్‌లో పదవీవిరమణ చేస్తున్న సీనియర్ ఆచార్యులు కునాటి రాజిరెడ్డిని పరిశోధక విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేయూ మాజీ ఉపకులపతి ప్రొ.గోపాల్‌రెడ్డి, విశిష్ఠ అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యాశాఖ మండలి మాజీ చైర్మన్ పాపిరెడ్డి, అదేవిధంగా రిటైరన్డ ప్రొఫెసర్ నరసింహామూర్తి, కృష్ణమాచారి, ప్రొ.ఇంద్రసేనారెడ్డి, సుబ్రహ్మణ్యశర్మ హాజరై మాట్లాడుతూ ప్రొ.రాజిరెడ్డి విద్యావేత్తగా, ప్రొఫెసర్‌గా, కేయూకు చేసిన సేవలను కొనియాడారు. చిన్నతనం నుంచి కష్టపడి ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని కాకతీయ యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా సేవలు అందించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత విద్యావేత్తలుగా తీర్చిదిద్దిన రాజిరెడ్డి జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం, ఆదర్శప్రాయం అన్నారు. కామర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ అండ్ ప్రిన్సిపాల్‌గా, కామర్స్ డిపార్ట్‌మెంట్ డీన్‌గా, టీఎస్ ఐసెట్ కన్వీనర్‌గా పదవీబాధ్యతలను నిర్వర్తించారు. ఎంతోమంది విద్యార్థులకు రోల్‌మోడల్ అని అన్నారు. పరిశోధక విద్యార్థులు మాట్లాడుతూ పరిశోధకులను వారికి సరైన విధంగా సలహాలు ఇచ్చి వారు విజయవంతంగా పీహెచ్‌డీ రాజిరెడ్డి ఆధ్వర్యంలో పూర్తిచేయడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు డా.శంకర్, డా.ప్రసాద్‌బాబు, డా.వడ్డేపల్లి మధు, డా.అశోక్, డా.బక్కి శ్రీనివాస్, డా.కిరణ్, డా.ఐలయ్య, డా.హరిణి, వంశీ, కాంట్రాక్టువల్ టీచర్స్ పార్ట్‌టైం టీచర్స్, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# నా భూమిని ఆక్రమణకు గురి చేస్తున్నారు

**-మాకు న్యాయం చెయండి**

**-గోలీ ప్రభాకర్ రావు**



**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

మండల కేంద్రంలో గల సర్వే నెంబర్ 337.339 గల నెంబర్‌లో మా తండ్రి నుండి వచ్చిన వారసత్వ ఆస్తిలో మా అన్నతమ్ములము కలిసి పంచుకోనగా, నాకు వచ్చిన 1 ఎకరం ఉండగా నా పక్క నున్న వ్యక్తులు నాకు తెలియకుండా వారు ప్లాట్లు ఏర్పాట్ల చేసుకొని భూమిని అక్రమణకు గురిచేస్తున్న క్రమంలో నా స్వంత ఖర్చులతో తహసిల్దార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ సర్వర్‌తో డిజిటల్ సర్వే చేస్తున్న క్రమంలో వేరే వారు అమ్ముకున్న వ్యక్తులు సంబంధం లేని వ్యక్తులు భూమి కొలవద్దు అని నాకు బెదిరింపులు చేస్తూ సర్వేర్‌పై కొందరు పరుష పద జాలముతో మాట్లాడుతున్నట్లు గోలి ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తన ఆవేదనను వెల్లబుచ్చుకున్నాడు. సంబంధిత అధికారులు మా ఆస్తి తాతల నుంచి తండ్రి నుంచి ఆస్తిని న్యాయపరంగా నాకు ఇప్పించాలని అధికారులకు విన్నవించారు. మండల కేంద్రంలో భూములపై ధరలు పెరగడంతో కొందరు వ్యక్తులు ప్లాట్లు ఏర్పాటు చేసుకునే వ్యక్తులు సొంత నిర్ణయాలకు పాల్పడి నాపైనా కుటుంబంపై దూర్సుగా మాట్లాడమే కాకుండా ప్రభుత్వ అధికారులపై మాట్లాడడం సరికాదని అన్నారు. నా భూమిని నేను డిజిటల్ సర్వే చేసుకుంటే నా భూమి పక్క నా వ్యక్తులు సర్వే చేసిన వ్యక్తులు చెయ్యనియ్యక పాతిన పోల్లు తీసి వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారి ఆరోపణాలు సరికాదని, నాకు నా కుటుంబానికి న్యాయం చేయగలరని పత్రిక మూకంగా డాక్టర్ ప్రభాకర్ కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

# భారతీయ చరిత్ర కాంగ్రెస్ విజయవంతం



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 31 ప్రభాతవార్త :**

కేయూ క్యాంపస్‌లో 28నుంచి 30వ తేదీ వరకు నిర్వహించిన భారతీయ చరిత్ర కాంగ్రెస్ సదస్సు విజయవంతంపై ఆదివారం కేయూ అతిథి గృహంలో నిర్వహించిన సక్సెస్ మీట్ కార్యక్ర మానికి కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1993లో నిర్వహించిన భారత చరిత్ర కాంగ్రెస్ సదస్సు 30ఏళ్ల తరువాత కేయూలో నిర్వహించడం విశ్వ విద్యాలయానికి గర్వకారణం అని, ఈ మూడురోజుల చరిత్ర కాంగ్రెస్ సదస్సు విజయవంతం కావడానికి విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అందరూ ఉద్యోగుల సహాయ సహకారాలతో సక్సెస్ అయ్యిందని ఆయన అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐహెచ్‌సీ విజయవంతం కావడానికి కృషిచేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ లోకల్ సెక్రటరీ ఆచార్య టి.మనోహర్ మాట్లాడుతూ భారతీయ చరిత్ర కాంగ్రెస్ సదస్సు నిర్వహించడంలో సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## కబ్రిస్థాన్‌లో నీటి సౌకర్యం



**పర్వతగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

మండలంలోనిని ముస్లిం సోదరుల కబ్రిస్తాన్ వద్ద ఎంపిటిసి నిధులతో బోర్ వేసి నీటి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దమ్మిశెట్టి సంధ్యారాణి నరసింహ, ఎంపిటిసి కోల మల్లయ్య, మైనార్టీ కుల పెద్దలు, యూసుఫ్, అజిత్, పాషా, రఫి, అక్బర్, మోహిన్, మసీద్ గురువు మహ్మద్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

## షటిల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

**ఓదెల, ప్రభాత వార్త:**

శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ఈనెల 28న షటిల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాల క్రీడాకారులు పాల్గొన్నారు. డబుల్స్ టోర్నమెంట్స్ లో హోరాహోరీ పోరులో సుల్తానాబాద్ కు చెందిన ఇక్బాల్, సత్యం టోర్నీ విజేతగా నిలిచారు. రెండో విజేతగా ఓదెలకు చెందిన రామినేని అనిల్, చక్రి విజయం సాధించారు. షటిల్ టోర్నమెంట్ సింగిల్స్ లో సుల్తానాబాద్ కు చెందిన అజయ్ మొదటి విజేతగా, ఓదెలకు చెందిన అనిల్ కుమార్ రెండో విజేతగా నిలిచారు. డబుల్స్ లో మొదటి బహుమతి 5000, రెండవ బహుమతి 3000, సింగిల్స్ లో మొదటి బహుమతి 3000, రెండవ బహుమతి 2000ల రూపాయలను మాజీ ఎంపిటిసి బోడకుంట శంకర్, రామంచ అనిల్ కుమార్ అందజేశారు. ఈ షటిల్ టోర్నమెంట్ ను విజయవంతంగా నిర్వహించిన శ్రీసిద్ధి వినాయక ఆర్గనైజర్ లు అనిల్, తిరుపతి, స్వామి, అజయ్, కుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, టోర్నమెంట్ కు అన్ని విధాలుగా సహకరించిన రామంచ అనిల్, టెంట్ హౌజ్ కిరణ్ లకు మాజీ ఎంపిటిసి బోడకుంట శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమారస్వామి, నాగపూరి రవి, గోపతి సదానందంలు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో కొలువు దీరిన శ్రీ మోహిని కుంట మల్లికార్జున స్వామి వారిని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మల్లికార్జున స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మోహినికుంట మల్లికార్జున స్వామి వారి కల్యాణం ప్రతిఏటా నిర్వహించడం శుభ పరిణామన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో గడపాలని అన్నారు. గత సంవత్సరం స్వామివారి కల్యాణానికి వచ్చినప్పుడు మళ్లీ వచ్చే కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యేగా రావాలని కోరున్నానని స్వామివారి ఆశీస్సులతో, వేములవాడ నియోజక వర్గ ప్రజల దయతో ఎమ్మెల్యేగా విజయం సాధించానని అన్నారు. అలాగే సనుగుల గ్రామంలో శ్రీ గోవింద రాజుల స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు పొద్దుపొడుపు లింగారెడ్డి, బొల్లిపల్లి నాగయ్య, చిరంజీవి, ఏగోలపు శ్రీనివాస్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# వరి కోతలు ఆలస్యంతో మిల్లులకు చేరని ధాన్యం

**సన్న రకం ధాన్యంకు అధిక ధరలు**

**బయటి వ్యాపారులకు అమ్ముకుంటున్న రైతులు**

**సి.ఎం.ఆర్ రైస్ మిల్లర్లకు సరిపడా రాని ధాన్యం**

**ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** అకాల వర్షాలు కురిసిన కారణంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో వరికోతలు ఆలస్యం కావడంతో రైస్ మిల్లులకు సిఎంఆర్ ధాన్యం ఇప్పుడే మిల్లులకు వస్తుంది. గత 20 రోజుల క్రితం అనుకోకుండా వర్షాలు కురువడంతో వరి పొలాలు తడిచిపోయి భూమి ఆరకపోవడంతో కోతలు ఆలస్యం అయ్యాయి. కోత మిషన్‌ల కొరత కారణంగా సైతం వరి కోతలు ఆలస్యంగా జరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని ప్రధాన జలాశయాలైన రామప్ప, లక్నవరం చెరువుల కింద ఇప్పుడిప్పుడే వరి కోతలు ఊపందుకున్నాయి. కోసిన ధాన్యం ఆరబెట్టడంలో వాతావరణ పరిస్థితుల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయాలంటే నిబంధనల ప్రకారం ధాన్యం ఉండాల్సి ఉంది. దీనితో ధాన్యం కొనుగోలు సెంటర్‌ల నుండి రైస్ మిల్లులకు వరి ధాన్యం రావడం ఆలస్యమవుతుంది. ఖరీఫ్ సీజన్‌లో సన్న రకం వరి వంగడాలను రైతులు అధిక మొత్తంలో సాగు చేస్తారు. వరి ధాన్యం దిగుబడి తక్కువగా ఉన్నప్పటికీ అదృష్టవశాత్తు అధిక ధర క్వింటాలుకు రూ. 2300 నుండి రూ. 2500 ల వరకు పలుకుతుండటంతో సన్న రకం ధాన్యం ను రైతులు బయటి వ్యాపారులకు రైస్ కోసం అమ్ముతున్నారు. గత సీజన్‌తో పోలిస్తే ఈ సీజన్‌లో మిల్లర్లకు సరిపడేంత సిఎంఆర్ ధాన్యం రాకపోవచ్చునని మిల్లర్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు, తెగుళ్ల బారిన పడటంతో సన్న రకం, దొడ్డు రకం ధాన్యం దిగుబడి గణనీయంగా పడిపోయింది. ఓ



దశలో రైతులు కనీస పెట్టు బడులు రాకపోవచ్చునని ఆందోళన చెందుతున్నారు. కోట్లాది రూపాయలు పెట్టు బడులు పెట్టి రైస్ మిల్లులు ఏర్పాటు చేసుకొని మిల్లింగ్ చేస్తున్న క్రమంలో సిఎంఆర్ మిల్లింగ్‌కు సరిపడా ధాన్యం రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తొలిమెట్టు ప్రోగ్రాంను పకడ్బందీగా అమలు చేయాలి

**అనుసంధానం చేసి బోధించాలి**

**బోధనలో టిఎల్ఎం వినియోగించాలి**

**వర్క్ బుక్స్‌విద్యార్థుల చేత రాయించాలి**

**తొలిమెట్టు డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ చల్ల షర్మిల**



**ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** ప్రభుత్వ బడుల్లో చదువును అభ్యసించే విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశా లల్లో పకడ్బందీగా అమలు చేయాలని తొలిమెట్టు డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ చల్ల షర్మిల తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆమె ప్రభాతవార్తతో ఆదివారం మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్ర మాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులను తెలుగు, ఇంగ్లీషు, గణితం పాఠ్యాంశాల్లో బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టినట్లు ఆమె పేర్కొన్నారు. లెసన్ ప్లాన్, పాఠ్య పుస్తకం, వర్క్ బుక్ మూడింటిని అనుసంధానం చేస్తూ ఉపాధ్యాయుడు బోధన చేయాలని ఆమె సూచిం చారు. ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధన చేసే సమయంలో టిఎల్ఎం తయారు చేసుకొని దాని ఆధారంగా విద్యార్థులకు బోధన చేయాలని, అప్పుడే విద్యార్థులను ఆసక్తిగా పాఠం వింటారని, విజ్ఞానం పెంపొందించుకుంటారని ఆమె అన్నారు. వర్క్ పుస్తకాల్లో వారంతపు పరీక్ష నిర్వ హించాలని, ఎప్పటికప్పుడు ట్రాక్‌లో నమోదు చేయాలని షర్మిల తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ తొలిమెట్టును విజయవంతంగా అమలు చేయాలని ఆమె పేర్కొన్నారు.

# విద్యార్థులకీ పౌష్టికాహారం అందించాలి

**జిఎస్‌పి రాష్ట్రఅధ్యక్షుడు పాయం సత్యనారయణ**

**వెంకటాపురం(నూగూరు), డిశంబర్ 31, ప్రభాతవార్త:** మండల పరిధిలో నిర్వహిస్తున్న అశ్రమ పాఠశాల్లో విద్యార్థులకి అహార వసధులు ఎలా అందుతున్నాయి అనే విషయాన్ని తెసుకునేందు కుగాను గోండ్వానా సంక్షేమ పరిషత్(జిఎస్‌పి) రాష్ట్రఅధ్యక్షుడు పాయం సత్యానారయణ, రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మండలంలో పర్యటిం చారు ఈసందర్భంగా చిరుతపల్లి వన్, లక్ష్మీనగరం పాఠశాల్లో విద్యార్థులను మెనూ అడిగితెలుసుకోని విద్యార్థులతో కలిసి బోజనం చేశారు ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్డ్ ఏరి యాలో ఇప్పుడు ఇప్పుడే గిరిన విద్యార్థులు విద్యకు అలావాటు పడుతున్నారు అని ఐటిడిఏ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేస్తున్నాయి అని దానిని సక్రమంగా వినియోగించకుండా వార్డెన్‌లు ఇష్టారాజ్యంగా వాడుతున్నారు అని



విద్యార్థులకి మెనూ సక్రమంగా అందించడంలేదన్నారు. అశ్రమపాఠ శాలల్లో విద్యార్థులకి పౌష్టికాహారం అందించ కపోతే సహించేది లేదని వార్డెన్‌లు నిబంధనల ప్రకారం అహారం అందించాలని వారు డిమాండ్ చేశారు లేదంటే విద్యార్థులు, వారి తల్లిదండ్రుల పక్షానా జిఎస్‌పి నిరంతరం పోరాటం చేస్తుంది అన్నారు.

## 6గ్యాంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ మండల నాయకురాలు పొలసాని సరళారాణి**



**మంగపేట డిశంబర్31, ప్రభాతవార్త** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంగపేట మండల నాయకురాలు పొలసాని సరళారాణి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ప్రజారంజక పాలన అందించడంలో ఎఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయితీరాజ్, శిశుసంక్షేమ శాఖా మంత్రి సీతక్క చేస్తున్న కృషి అద్భుతంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో మంత్రి సీతక్క ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తుందని అదే విధంగా ప్రభుత్వం ఇచ్చే 6గ్యాంటీ పథకాలను పేద ప్రజలు ఉపయోగించుకోవాలని ఆమె ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో వడ్లకొండ భాను, కవిత, రజినీ, రేణుకా, వైష్ణవి తదితరులు పాల్గోన్నారు.

## ఏఐఎస్‌జీఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా జగదీశ్వర్

**శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోస్ ములుగు జిల్లా కార్యదర్శి పోలు రాజు**

**ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏఐఎస్‌జీఈఎఫ్) జాతీయ ఉపాధ్యక్షుడిగా టీఎన్జీవోస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ కలకత్తాలో ఇటీవల జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన జగదీశ్వర్‌ను జాతీయ సమావేశాలకు హాజరైన ములుగు జిల్లా టీఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి పోలు రాజు శనివారం కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఏఐఎస్‌జీఈఎఫ్ జాతీయ కార్యవర్గ సమావేశాలు డిసెంబర్ 28 నుండి 30 వరకు కోల్‌కత్తాలో జరిగాయి. ఈ సమావేశంలో ములుగు జిల్లా నుండి టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి పోలు రాజు, 33 జిల్లాల రాష్ట్ర సంఘ బాధ్యులు 124 మంది తెలంగాణ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మంత్రి సీతక్కకు చందనం మాల అందజేసిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాసిరెడ్డి సాంబశివారెడ్డి



**మంగపేట డిశంబర్31, ప్రభాతవార్త**

ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర పంచాయితీ రాజ్, శిశు సంక్షేమశాఖా మంత్రి సీతక్కను జాతీయ మిర్చి టాస్ క్ ఫోర్స్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి మంత్రి కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన చందన హారాన్ని సీతక్కకు బహుకరించారు. అనంతరం శాలువా, పుష్కగుచ్ఛం అందించారు. ఈసందర్భంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో ప్రాసెస్ చేయబడిన సువాసనలు గల చందన హారాన్ని షీల్డ్ కల్ప, స్వచ్ఛమైన గంధం, నూనె, సుగంధ ధ్రవ్యాల మిశ్రమం జోడించి భారతీయ గ్రామీన హస్త చందన కళాకారులతో ప్రత్యేకంగా తయారు చేసిన సువాసనలు ఎదజల్లుతున్న చందన హారాన్ని తనకు ఇష్టమైన నాయకురాలు సీతక్కకు అందించారు. మంత్రి సీతక్క చందన హార విశేషాలను, స్థానిక సమస్యలను సాంబశివరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయాలని మంత్రి సీతక్క సాంబశివరెడ్డికి సూచించారు. గతంలో కూడా యాలకులతో కూడిన సుగంధ హారాన్ని, సుగంధ ధ్రవ్యాలను అందించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో వికాస్ అగ్రీ పౌండేషన్ వైస్ చైర్మెన్ పచ్చిపులుసు నరేష్, సీసీ కార్తీక్ తదితరులు పాల్గోన్నారు.

## రేవంత్ రెడ్డి పాలనలో ఇంటికి సంక్షేమ పథకాలు

**ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి**

**లక్ష్మీపురం సర్పంచ్ చెన్నోజు సూర్యనారాయణ**



**వెంకటాపూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, లక్ష్మీపురం సర్పంచ్ చెన్నోజు సూర్యనారాయణ అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయ అవరణలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేసే దిశగా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజలు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏఈఓ జ్యోతిరాణి, ఉపాధ్యాయుడు ఎస్. రమేష్, ఆర్ఐ సిహెచ్. కిరణ్ కుమార్, ఏఎస్ఐ వేణుగోపాల్, జెఎల్ఎం కృష్ణాకర్, ఆశ వర్కర్ రత్నం సుమలత, సిఏ పెరక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- ఎస్ఐ మహేందర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణ, మండల ప్రజలు డిసెంబర్ 31 వేడుకలను ప్రశాంత వాతావరణలో జరుపుకోవాలని పెద్దపల్లి ఎస్ఐ మహేందర్ సూచించారు. శృతి మించి ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సారి 31 వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి వద్దనే ఆనందంగా గడుపుకోవాలని తెలిపారు. డిసెంబర్ 31 నాటు రాత్రి తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి భద్రత, ప్రమాద నష్ట నివారణ దృష్ట్యా పోలీసు వారి



తరపున సూచనలు చేశారు. మహిళలు, పిల్లలు త్వరగా ఇళ్లకు చేరుకోవాలని, రాత్రి పూట బయట తిరిగి అవస్థలు పడవద్దని, ఎవరన్న అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 100కు కాల్ చేసి చెప్పాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, అలా నడిపే వ్యక్తుల గురించి డివిజన్ వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అధిక వేగంతో వాహనాలు నడపటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని, మైనర్ యువకులకు బైక్‌లు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరుగవచ్చని, తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైక్‌లు ఇవ్వవద్దని, పట్టుబడితే వాహనం ఇచ్చిన వారి మీద కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని, అధిక శబ్దాలను చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడపరాదని, గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదని అన్నారు. ఒంటి గంట తరువాత అనవసరంగా బయట వాహనాల మీద తిరిగితే, వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పోలీసు శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రజలు సంపూర్ణ సహాయ, సహకారాలు అందించాలని కోరారు.

## ఎస్‌జిఎఫ్ హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు రాఘవాపూర్ విద్యార్థుల ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.

జనవరి 01, 2024 నుంచి జనవరి 03, 2024 మహబూబ్ నగర్‌లో జరుగబోయే హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు జడ్పిహెచ్ఎస్ రాఘవాపూర్ విద్యార్థులు హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి అండర్ 17 క్రీడా పోటీలకు ఎంపికైన సందర్భంగా జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.హను మంతు విద్యార్థులకు బహుమతి ఇస్తూ అభినందించారు. ఎంపికైన క్రీడాకారులు దూలం వైష్ణవి, తిరుమల, హాసిని, 10వ తరగతి విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పిఇటి డాక్టర్ వేల్పుల సురేందర్ తెలపడం జరిగింది. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు యూ.రమేష్, లక్ష్మిప్రసన్న, రఫత్ సుల్తానా, టి.శ్రీనివాస్, కె.రాజు, కె.శ్రీకర్, సిహెచ్.జయలక్ష్మి, సిఆర్‌పి శ్రీలత, మాలశ్రీ, సుజన్య, తల్లిదండ్రులు దూలం సంపత్, తిరుమల, లింగమూర్తి



అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యేకు ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావును పెద్దపల్లి జిల్లా అఖిల గాండ్ల తిలకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్థానిక సిరి పంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు శాలువాలు కప్పి పూలబొకేలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గంలోని అఖిల గాండ్ల సంక్షేమ సంఘానికి అన్ని రకాలుగా సహాయ, సహకారాలతోపాటు అఖిల గాండ్ల సంక్షేమ సంఘం అభ్యున్నతికి అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అఖిల గాండ్ల తిలకుల సంక్షేమ సంఘం నాయకులు, మహిళలు, యువకులు తదితరులున్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా ఎన్నికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రెస్‌క్లబ్ అనుబంధంగా కొనసాగుతున్న ఎలక్ట్రానిక్ మీడియా ఎన్నికలు ప్రెస్‌క్లబ్ ఆడిటోరియంలో అధ్యక్షులు పూదరి కుమార్ సారథ్యంలో ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. సభ్యుల అభి ప్రాయం మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బైరం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మామిడి సత్యనారాయణ, కోశాధికారిగా మిక్కిలి శ్రీనివాస్ ఎన్నిక అయ్యారు. ఉపాధ్యక్షులుగా ఆవుల కృష్ణ, చందుపట్ల తిరుపతి రెడ్డి, సహాయ కార్యదర్శిగా జాన్ సుందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆకునూరి రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ కొత్త కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్‌మాజీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొబ్బెల చంద్రశేఖర్, ఆరెల్లి కుమార్‌తోపాటు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## పుస్తె మట్టెల వితరణ

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా గ్రామంలో ధరాం సోత్ రాజవ్వకి కీ॥శే శంకర్ నాయక్ దంపతుల కూరుతు నిర్మల వివాహానికి అండగా పుస్తె మట్టెలను ముస్తాబాద్ ఎంపిపి జనగామ శరత రావు ఆదివారం అందజేశారు. పుస్తె మట్టెలను వధువు తల్లిదండ్రులకు వారి నివాసం వద్ద సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, నాగుల శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్టబాపు రావు, రెడ్డి నాయక్, నర్సింహులు నాయక్, పంతులు నాయక్, బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు బద్దిపడగ నందు, గున్నాల రాజ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఎంపిపి జనగామ శరత్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఎంపిపి జనగామ శరత్ రావు తెలిపారు.

## పోగొట్టుకున్న సెల్ అందజేసిన ఎస్సై

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం నారాయణపల్లె గ్రామానికి చెందిన అన్నం మధుకర్ జూలపల్లి నుండి వచ్చే దారిలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నారు. జూలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిఈఐ ఆర్ పోర్టల్ ద్వారా వివరాలు నమోదు చేసుకొని గుర్తించిన ఫోనును జూలపల్లి ఎస్సై ఏ.వెంకటకృష్ణ బాధితునికి అందజేశాడు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న దొంగతనానికి గురైన పోర్టల్ ద్వారా గుర్తించి అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం




యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 యైటింక్లయిన్‌కాలనీ సివిక్ జోన్‌లో రామగిరి మధునమ్మ అధ్యక్షతన ఐఎఫ్‌టియు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం జరిగింది. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలోని అన్ని విభాగాలలో పని చేస్తున్న 30వేల మంది సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని వేతనాలతో బతుకును వెల్లదీస్తున్నారని, కానీ గత ప్రభుత్వంలో కెసిఆర్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి పదేళ్లలో ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు. తాజాగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 22వ జీవోను గెజిట్ చేసి సింగరేణి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, హైపవర్ కమిటీ వేతనాలు, సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 20శాతం బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాతీయ పండుగలకు సెలవులు, అలవెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాజీపేట రాజేశ్వరీ, నాగరాజు, ఈ.లింగయ్య, ప్రకాష్, వాణి, సామి, నరేష్ తదితరులున్నారు.

## మల్లికార్జున స్వామి దర్శించుకున్న చల్మెడ



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ మోహినికుంట మల్లికార్జున స్వామిని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మి నర్సింహ రావు ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి జాతర కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని పట్నాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మినర్సింహ రావు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాపల్లి గంగాధర్, నాయకులు మ్యాకల ఎల్లయ్య, ఏనుగుల శ్రీనివాస్, తిప్పని శ్రీనివాస్, పొన్నాల శ్రీనివాస రావు, మారాటి మల్లిక్, శ్రావణ్, అబ్రహం తదితరులున్నారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఎంపిపి బైరగోని లావణ్య భర్త రమేష్‌ను పరామర్శించారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం చందుర్తి మండలం సనుగుల గ్రామాన్ని సందర్శించగా, గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిని సాయి, ఏగోలపు శ్రీనివాస్, ముస్కు ముకుంద రెడ్డి, నాగయ్య గౌడ్, అనిల్, ఎగోలపు అంజయ్య, బొంత సురేందర్ రావు,పృథ్వీ రాజు, రాధారపు రాజు, ఒద్యారపు వేణు తదితరుతు పుష్ప గుచ్చ మిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ స్థానిక గోవిందరాజుల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

# గత పాలకుల నుండి తెలంగాణ రాష్ట్రం విముక్తి

**-నూతన సంవత్సరంలో ఇందిరమ్మ రాజ్యం అమలు**
**-ఈ యేడాది అందరు సుఖసంతోషాలతో ఉండాలి**
**-బడుగుబలహీన వర్గాలకు పెద్దపీట కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం**
**-చెడును వదిలి మంచిని పాటించాలి**
**-మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**



మహబూబాబాద్,డిసెంబర్31,(ప్రభాతవార్త)

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి అధికారంలోకి రావడంతో గత పాలకుల నుండి తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కలిగిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ రాజ్యం అమలు జరుగుతుందని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అయితేనే పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీతోనే ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్నో అవమాన సంఘ టనలు ఎదుర్కొని బ్రిటిష్ పాలన కంటే పది రేట్లు ఎక్కువగా గత పాలకులు తెలంగాణ ప్రజలను హింసించి నానా ఇబ్బందులకు గురి చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. అయితే మన తెలంగాణలో ఇప్పుడు సోనియమ్మ ఆశీస్సులతో నేటి నుండి సుపరిపాలన అందు తుందని ధీమా వ్యక్తం చేశారు. కొత్త సంవత్స రంలో ప్రతి ఒక్కరి ఆర్థిక లావాదేవీలు రెట్టింపు కావాలని వారు ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పంటలు బాగా పండి సిరిసంపదలతో ఎదగాలని రైతు బాగుంటేనే మనం బాగుంటామని మనం బాగుంటేనే దేశం బాగుంటుందని అన్నారు. రైతు దేశానికి వెన్నుముక అని చెప్పిన గత ప్రభుత్వం రైతులను నట్టేట ముంచారని మండిపడ్డారు. రైతులు పండించినపంటకు సరైన గిట్టుబాటు ధర లేక అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతునే రాజుగా చేసే దిశగా కార్యాచరణ రూపొంది స్తున్నామని అన్నారు. రైతులు పంట పండించిన పంటలకు మద్దతు ధర కల్పిస్తున్నామని అన్నారు. అదే విధంగా రైతులకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా నేటి యువత చెడును వదిలేసి మంచితో నూతన సంవత్సరాన్ని ప్రారంభించాలని మహబూ బాబాద్ నియోజకవర్గ ప్రజలకు సూచి ంచారు. నేటి తరం వారు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తమ కుటుం బాలకు ఆసరాగా నిలువాలనివారు కోరారు. 2023లోని చెడును వదిలేసి 2024 సంవ త్సరంలో మంచితో జీవితాన్ని ప్రారం భించాలని కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా మహబూ బాబాద్ నియోజకవర్గ ప్రజలందరికి ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సోమనాథ కళాపీఠం పురస్కార ప్రధానోత్సవం

**- సోమనాథుడి సాహిత్య ప్రచారానికి ప్రేరణ ఈ పురస్కార ప్రధానోత్సవం**
**- హాజరైన ప్రముఖ కవులు, రచయితలు, సాహితీవేత్తలు**

పాలకుర్తి, డిసెంబరు 31 (ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో తెలుగు ఆదికవి పాల్కురికి సోమనాథుడి పేరున ఏర్పాటు చేసిన సోమనాథ కళాపీఠం సాహిత్య సంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన పురస్కార ప్రధానోత్సవం సోమనాథ సాహిత్య ప్రచారానికి ప్రేరణ అయ్యిందని తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ ఉపాధ్యక్షులు ప్రొ.తంగెడ కిషన్‌రావు అన్నారు. సోమనాథ కళాపీఠం పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం మండలకేంద్రంలోని శుభం కన్వెన్షన్‌హాల్‌లో పీఠం అధ్యక్షులు రాపోలు సత్యనారాయణ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా కిషన్‌రావు పాల్గొని మాట్లాడారు. సోమనాథ స్మృతివనంలో సోనాథుడి విగ్రహాన్ని సందర్శించి పూలమాలవేసి అనంతరం కార్యక్ర మంలో మాట్లాడారు. సాహితీ విప్లవ మూర్తికి సోమ నాథుడి జన్మస్థలంలో సాహిత్య, కళాపండిత, పరిశోధన రంగా లలో విశిష్ట సేవలం దించిన సోమనాథుడి జన్మ స్థలంలో పురస్కారాలు స్వీకరించడం ఒక మహత్కార్యం అని అన్నారు. సోమనాథ సాహిత్య పురస్కారం డాక్టర్ కానకుర్తి వెట్టి సోమశేఖర్, సోమనాథ సామాజిక శోధన పురస్కారం డాక్టర్ నలిమెల భాస్కర్, సోమనాత రంగస్థల పురస్కారం మంచాల రమేష్, వందిళ్లశేఖర్‌బాబు, రాజయ్యశాస్త్రీ స్వచ్ఛంద భాషా సేవ పురస్కారం డాక్టర్ మైథిలి అబ్బరాజు, వీరమనేని చలపతిరావు సాహిత్య పురస్కారం ఎంఎస్ఆర్ వెంకటరమణ, ముశం దామోదర్‌రావు, ప్రాచీన చరిత్ర వైజ్ఞానిక పరిశోధన పురస్కారం డాక్టర్‌సిఎస్ఆర్ ప్రభు, డా.రాపోలు సోమయ్య ప్రతిభాపురస్కారం డాక్టర్ ఆరూరి మహేందర్, దేవగిరి రాజయ్య, స్మారక బిరుదు బూస రేణుకారాధ్యులు పురస్కారాలు స్వీకరించారు. అనంతరం పురస్కార గ్రహీతలు తమతమ అనుభవాలు, స్పందనలను పంచు కున్నారు. కార్యక్రమంలో ప్రొ.ప్రభంజన్ యాదవ్, ప్రొ.అవుటి జగదీష్, వీరమనేని యాకాంతరావు, కోదూరు నరసింహారెడ్డి, దేవగిరి లక్ష్మన్న, దేవగిరి అనిల్, డీవీఆర్ శర్మ, డా.మార్గం లక్ష్మీనారాయణ, ఇమ్మడి దామోదర్, జక్కుల రవీందర్, వీరమనేని వెంకటేశ్వరరావు, రాపాక విజయ్, మాచర్ల పుల్లయ్య, సాంబయ్య, లెనిన్, మధుసూదన్, సుదర్శన్, వెంకట్ పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్స్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ఏటూరునాగారం రూరల్,(ప్రభాతవార్త):

ఏటూరునాగారం మండలం ఫోటో, వీడియో గ్రాఫర్స్ యూనియన్ 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మండల అధ్యక్షులు చిదురాల వాసుదేవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో గ్రాఫర్స్ యూనియన్ కార్య నిర్వాహక అధ్యక్షులు గడదాసు సునిల్ కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై ఏటూరునాగారం డివిజన్ ఫోటోగ్రాఫ ర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిఆపరు. అనంతరం ఏటూరునాగారం ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారి చేతుల మీదుగా 2024 ఫోటోగ్రాఫర్స్ యూని యన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మండల ఫోటో గ్రాఫర్స్ నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్స్ ప్రధాన కార్యదర్శి లొటపెటల సర్వేశ్వరరావు, ప్రచార కార్యదర్శి బోడ సారయ్య, భూక్య ఠాగూర్, గుండ్లపల్లి కార్తీక్, ఎర్రల్ల నాగరాజు, పింగిలి లక్ష్మణ్ రెడ్డి, ఫోటోగ్రాఫర్‌లు పాల్గొన్నారు.

# ప్రజాస్వామిక పాలనలో స్వేచ్ఛగా పనిచేసి విద్యాభివృద్ధికి కృషిచేయండి

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్31,(ప్రభాతవార్త)



పదేండ్ల తర్వాత తెలంగాణలో ప్రజాస్వామిక పాలనను అందిస్తున్నామని ఉపాధ్యాయులు స్వేచ్ఛగా పనిచేసి విద్యారంగ అభివృద్ధికి కృషిచేయాలని మహ బూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం టిపిటిఎఫ్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రి బాయిపూలే సహకార పరపతి సంఘం ఆరవ వార్షిక సమావేశం సంఘం అధ్యక్షుడు యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామంలో, తండాలో ప్రభుత్వ పాఠశాల కచ్చితంగా ఉండాలన్నారు. మూసివేసిన పాఠశాలలను తెరిపించేందుకు సన్నహాలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారని గుర్తుచేశారు. బాధ్యతలకు నిలబడుతూ హక్కుల కోసం కొట్లాడే సామాజిక బాధ్యత కలిగిన టిపిటిఎఫ్ లాంటి సంఘాలు సమాజానికి చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత, జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం, జిల్లా నాయకులు బలాష్టిరమేష్, సోమ విష్ణువర్ధన్, సువర్ణమాల, మహనాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, బోళ్ల మల్లారెడ్డి, కోడెం శ్రీనివాస్, చెన్నూరి శ్రీనివాస్, రాచకొండ ఉపేందర్, సజ్జనం విద్యాసాగర్, రాజు, అంజయ్య, గోవర్ధన్, మోహన్, కవిత, శ్రీలత, వెంకటేశ్వర్లు, రాజేందర్, కార్తీక్, రఫిక్, మురళి, శ్రీనివాస్, రమేష్, రవి, శంకర్, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కురవి ఆలయంలో ఎంపి పూజలు

కురవి,డిసెంబర్31,(ప్రభాతవార్త)




మండలకేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామివారిని ఆదివారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం ఎంపి కవితకు తీర్థప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎంపి అభిమానులు జనవరి 1న ఆమె పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్‌శర్మ, రమేష్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, శివుడు, తేజశర్మ, అభిలాష్, పుణ్యమూర్తి, కురవి సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహారావు, బిఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డి, రవి, కొణతం విజయ్, రాజునాయక్, గోవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

దుగ్గొండి. డిసెంబర్ 31, (ప్రభాతవార్త)

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన అచ్చకాయల కరుణాకృష్ణ రెడ్డి దంపతుల కుమార్తె కీర్తిరెడ్డి రాజనరేందర్‌రెడ్డి వివాహం గిర్నిబావి కనిష్క ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగింది.ఈ వివాహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూ వరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో తోకల శ్రీనివాస్ రెడ్డి, అచ్చుకాయల బుచ్చి రెడ్డి, చెన్నూరు కిరణ్ రెడ్డి, శ్రీనివాస్, రాజిరెడ్డి తది తరులు పాల్గొన్నారు.



# ప్రాణదాత రెడ్ క్రాస్‌కు అండగా ఉంటా: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



ప్రభాతవార్త-సుబేదారి:

హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో తల సేమియా బాధితుల కోసం తలసేమియా సెంటర్ పైన మొదటి అంతస్తు నిర్మాణం కొరకు ఆదివారం పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు భూమి పూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మానికి చైర్మన్ డాక్టర్ విజయ్ చంద్రరెడ్డి అధ్యక్షత వహించగా శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడే ప్రాణ దాత రెడ్ క్రాస్‌కు ఎల్లవేళాల అండగా ఉంటానని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మొదటి సారిగా నిర్వహించే అధికారిక ప్రారంభోత్సవ కార్యక్రమం రెడ్ క్రాస్ తలసేమియా భవనం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోనే ఉత్తమ రెడ్ క్రాస్‌గా హనుమకొండ శాఖను నిలిపిన పాలక వర్గాన్ని ఎమ్మెల్యే ప్రత్యే కంగా అభి నందించారు. ఈ సందర్భంగా మొదటిసారిగా రెడ్ క్రాస్‌కి వచ్చిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని పాలకవర్గ ప్రతినిధులు, సిబ్బంది శాలువా పుష్ప గుచ్ఛంతో సన్మానించి అభినందనలు తెలిపాఉ. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి నివాస స్థల ముల గురించి వినతిపత్రం అంది ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ రెడ్ క్రాస్ ప్యాట్రన్ ఎర్రబెల్లి స్వర్ణ, హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ ఎడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయన్ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణు గోపాల్, డాక్టర్ ఎం. శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, కె. సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అజర హస్పిటల్‌లో ప్రివెంటివ్ హెల్త్ చెకప్ క్యాంపెయిన్ ప్రారంభం

## ఎండి డాక్టర్ బి. శివ సుబ్రహ్మణ్యం

పోచమ్మ మైదాన్, డిసెంబర్ 31, ప్రభాత వార్త

గ్రేటర్ వరంగల్ మహానగరంలో కమ్యూనిటీ హెల్త్ వెల్‌నెస్‌కు ప్రాధాన్యతనిచ్చే ప్రయత్నంలో అజరా హస్పిటల్ జనవరి 1 నుంచి జనవరి 31 వరకు షెడ్యూల్ చేయబడిన దాని రూపాంతరమైన 'ప్రివెంటివ్ హెల్త్ చెకప్ క్యాంపెయిన్'ను హస్పిటల్స్ ఎండి డాక్టర్ బి. శివ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. ఈ అపూర్వమైన తగ్గింపుతో సమగ్ర ఆరోగ్య తనిఖీ ప్యాకేజీలను అందించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలి పట్ల క్రియాశీలక చర్యలు తీసుకునేలా వ్యక్తులను ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ప్రచారంలోని ముఖ్యాంశాలను ఆయన వివరిస్తూ 54% వరకు తగ్గింపుపై అజరా హస్పిటల్ తన కంప్లీట్ బాడీ చెకప్ ప్యాకేజీపై 54% వరకు ప్రత్యేక తగ్గింపును అందిస్తోంది. విలువ రూ.17,420ల ఆరోగ్య అంచనాను ఇపుడు అత్యంత సరసమైన రూ.7999కి పొందవచ్చు.

**స్పెషలైజ్డ్ హెల్త్ ప్యాకేజీలు :**

హార్ట్ హెల్త్, లివర్ వెల్నెస్, కిడ్నీకేర్ మహిళల ఆరోగ్యంతో సహా నిర్దిష్ట అవసరాలను తీర్చే ప్రత్యేక ఆరోగ్య ప్యాకేజీలను క్యాంపెయిన్ ఫీచర్ చేస్తుంది. ఈ ప్యాకేజీలు ఆరోగ్య శ్రేయస్సు యొక్క ముఖ్య అంశాలను సంబంధించిన లోతైన అంతర్దృష్టులను అందిస్తాయి. ముఖ్యంగా ఆన్‌లైన్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, అజరా హస్పిటల్ వారి ఆరోగ్య ప్యాకేజీలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే వారికి అదనంగా రూ.500 తగ్గింపును అందిస్తోంది. ఈ ప్రత్యేకమైన బోనస్ అనేది ఆన్‌లైన్ బుకింగ్ సౌలభ్యాన్ని ఎంచుకునే వ్యక్తులను ప్రశంసల టోకెన్



డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. అజరహస్పిటల్స్.కాం

కాల్‌టు యాక్షన్ : వ్యక్తులు తమ అపాయింట్‌మెంట్‌లను ఇపుడే బుక్ చేసుకోవడం ద్వారా వారి ఆరోగ్యాన్ని చూసుకోవడానికి ఆహ్వానించబడ్డారు. 9391009701 లేదా 9391009702కి కాల్ చేయండి. లేదా ఈ సందేశానికి ' హెల్త్' అని ప్రత్యు త్తరం ఇవ్వండి. ఆన్‌లైన్ బుకింగ్ మా వెబ్‌సైట్ (ఇన్సర్ట్ వెబ్‌సైట్ లింక్)లో కూడా అందుబాటులో ఉంది. పరిమిత సమయ లభ్యత : పరిమిత స్లాట్‌లు అందుబాటులో ఉన్నందున అజరా హస్పిటల్ ఈ అసాధారణమైన ప్రచారం నుంచి ప్రతిఒక్కరూ ప్రయోజనం పొందే అవకాశాన్ని కలిగి ఉండేలా ముందస్తు బుకింగ్‌లను ప్రోత్సహిస్తుంది. మీ సూచనల కోసం బ్రోచర్ జోడించబడిందని అజరా హస్పిటల్ సమాజంలో ఆరోగ్యం, నివారణ, సంరక్షణ సంస్కృతిని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. ప్రివెంటివ్ హెల్త్ చెకప్ క్యాంపెయిన్ అందుబాటులో ఉన్న సరసమైన ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అందించడంలో ఆస్పత్రి యొక్క అంకిత భావాన్ని ప్రతిబింబిస్తుంది. విచారణల కోసం ఖుర్షీద్ 9391009749 ప్రజా సంబంధాల కార్యాలయంలో సంప్రదించ వచ్చునని తెలిపారు. అజర హస్పిటల్‌లో నాణ్యమైన అత్యాధునిక సౌకర్యాలు అనుభవజ్ఞులైన ఆరోగ్య సంరక్షణ నిపుణుల బృందంతో, అజర హస్పిటల్ సిబ్బంది సమాజం యొక్క శ్రేయస్సుపై సానుకూల ప్రభావం చూపడానికి కృషి చేస్తుందన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు ప్రత్యేకస్థానం కల్పించాలి

పాలకుర్తి, డిసెంబరు 31 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం సమావేశం కల్లూరి భిక్షపతి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయకుమార్ హాజరై మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన నాటినుంచి నేటి వరకు దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు విద్య, ఉద్యోగం, ఉపాధి, ఆర్థిక రాజకీయ రంగాలలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, అవకాశాలు రాని మహిళలు తమ హక్కుల సాధనకోసం దేశవ్యాప్తంగా అనేక రకాలుగా నిరసనలు వ్యక్తం చేస్తు దేశంలో అన్ని రాష్ట్రాలలో ఉన్నటువంటి వివిధ రాజకీయ పార్టీలకు ఆయా ప్రభుత్వాలకు తమ సమస్యలపై వినతులు ఇస్తూ మహిళలకు ప్రత్యేకంగా మహిళా బిలు, రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్‌తో పోరాటాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో మహిళలకు టికెట్లు కేటాయించలని, అలాగే వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని మహిళా అభ్యర్థులకు ఇవ్వడం కొరకు కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఉన్నత విద్యావంతురాలు కూరాకుల భారతికి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సింగారం రవి, దొడ్డిపాటి శేఖర్, బర్కరామ్మోహన్, పైడిపాల వెంకటేశ్వర్లు, తాటిపాముల భద్రాచారి పాల్గొన్నారు.



# శ్రీ మెట్టుపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్రమంత్రి బిఎల్ వర్మ

ప్రభాతవార్త: బాలసముద్రం:



వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి బిఎల్‌వర్మతో కలిసి ఆదివారం ఉదయం మడికొండ శ్రీ మెట్టుపల్లి రామ లింగేశ్వర స్వామి ఆలయంలో బిజెపి హనుమ కొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ఆశీర్వచనలు తీసుకున్నారు. ఈ యొక్క పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్ట్ విజయ రామారావు, సెన్సార్ బోర్డు సభ్యులు తోపుచేర్ల మధు సూధన్ రావు, రైల్వే బోర్డు సభ్యులు నర్సింగ్ గౌడ్, ఆకుల శ్రీకాంత్, శ్రావణ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఆక్వాటిక్స్ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 31 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్శిటీ పరిధిలోని వివిధ కళాశాలకు చెందిన క్రీడాకారులను సౌత్‌జోన్ ఇంటర్ యూని వర్సిటీ అక్వాటిక్ మహిళల పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య పి. శ్రీనివా సరావు తెలిపారు. ఈ జట్టు క్రీడా కారులు ఎస్ఆర్ఎంఐఎస్‌టీ తమిళనా డులోని జరిగే పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు.

# వరంగల్ వార్త

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్

పర్వతగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన చింతపట్ల పాపరావు శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం స్టేషన్‌ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరితో కలిసి వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి అంతిమ యాత్రలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు అరూరి రమేష్ పాల్గొన్నారు. వీరి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# డ్రంకైన్ డ్రైవ్‌లో దొరికితే రూ.10వేల ఫైన్, 6 నెలలు జైలు శిక్ష

ప్రభాతవార్త-బాలసముద్రం:



న్యూ ఇయర్ నేపథ్యంలో ఆదివారం రాత్రి 8 గంటల నుంచే పోలీసులు డ్రంకెన్ డ్రైవ్, డ్రగ్ డిటెక్షన్ టెస్టులు చేయనున్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే బండి సీజ్ చేసి, 10వేల ఫైన్, 6నెలల జైలు శిక్ష విధించనున్నారు. న్యూ ఇయర్ వేడుకలు అర్ధరాత్రి ఒంటిగంట దాటాక కూడా కొనసాగిస్తే కేసులు నమోదు చేయాలని అన్ని పిఎస్‌లకు డిజిపి కార్యాల యం అలెర్ట్ చేసింది. ప్రతి పిఎస్ పరిధిలో 5 చెక్పాయింట్స్ ఏర్పాటు చేశారు.

# అంజలి కిడ్నీకేర్ అండ్ రిసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త-సుబేదారి:

హన్మకొండ బాలసముద్రంలో ఫైర్ స్టేషన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన అంజలి కిడ్నీ కేర్ మరియు రిసెర్చ్ సెంటర్‌ను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలోనే మొట్టమొదటి మహిళా యురో(కిడ్నీ) సర్జన్ వైద్య సేవలు త్వరలోనే అంజలి కిడ్నీ కేర్ రేస్ రీసెర్చ్ సెంటర్‌లో డాక్టర్ కే. గీతాంజలి నరేష్ వైద్య సేవలు తీసుకురావడం చాలా సంతోషదాయకమని అన్నారు. 24 గంటల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, టిపిసిసి ఎస్ సి డిపార్టుమెంట్ కో ఆర్డీనేటర్ ఎంపి ఆనంద్ కుమార్, కేఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ జి. చంద్రశేఖర్, మడికొండ సిఐ వేణు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



# కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి ఎంపీ టికెట్ కేటాయించాలి

*జనగామ రూరల్, డిసెంబరు 31 ప్రభాతవార్త :*

పార్లమెంట్ ఎన్నికల్లో ఈసారి జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు జనగామ మండల కాంగ్రెస్ సీనియర్‌నాయకులు లింగాల నర్సిరెడ్డి అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ మండల ముఖ్యనాయకుల సమావేశం మండల సీనియర్ నాయకులు లింగాల నర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి భువనగిరి పార్లమెంట్ ఎంపీ టికెట్ కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నామన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే స్థానికుడైన కొమ్మూరిప్రతాప్‌రెడ్డి వల్లనే అవుతుందని,



గతంలో ఆయన చేసిన రిజర్వాయర్లు, పాఠశాలలకోసం ఇచ్చిన భూమి తన సొంత ఖర్చుతో అనేక అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ట్రస్టు ద్వారా అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యకర్తల అభివృద్ధికోసం పాటుపడుతారని, నిత్యం ప్రజల మధ్య ఉంటూ అందరికి అందుబాటులో ఉన్న నాయకుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఎవరికి కేటాయించినందున ప్రతీ ఎన్నికల్లో నల్గొండ జిల్లా వారికే కేటాయిస్తుందని, ఈసారి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లానుంచి కొమ్మూరిప్రతాప్‌రెడ్డికి అవకాశం కల్పించాలని పార్టీ అధిష్టానంను కోరుతున్నట్లు తెలిపారు. జనగామ నియోజకవర్గం నుంచి ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ పక్షాన ఏకాభిప్రాయంతో ఒక తీర్మానం చేసి ఏఐసీసీ, పీసీసీకి మెమోరాండం పంపిస్తామన్నారు. సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ర సత్యనారాయణ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్వల నర్సింగరాజు, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, బడికె కిష్టస్వామి, దూడల సిద్దయ్య, మెరుగు బాలరాజు, గుండా శ్రీధర్‌రెడ్డి, బైరగోని చంద్రం, కట్ట కృష్ణ, గుర్రం సిద్దిరాములు, రవికుమారన, మధు, యాదగిరి, కృష్ణారెడ్డి, దుర్గేశ్, యాదగిరి, నరేందర్, రహీం, వెంకటయ్యసిద్దులు, రాజు, పాల్గొన్నారు.

## వ్యక్తిని జైలుపాలు చేసిన గులేరు..!!

*జనగామ టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త :*



గురితప్పిన గులేరు ఓ వ్యక్తిని జైలు పాలుచేసిన సంఘటన జనగామ పట్టణంలో చోటుచేసుకుంది. ఆర్‌పీఎఫ్ సీఐ సంజీవరావు కథనం ప్రకారం... జనగామకు చెందిన హరిబాబు పిట్టలను కొట్టి వాటిని ఆహారంగా తీసుకుంటుంటారని, ఈ నేపథ్యంలో జనగామ సమీపంలోని శుక్రవారం మధ్యాహ్నం పిట్టలు కొట్టడానికి గులేరుతో ప్రయత్నించడంతో అదికాస్తా గురితప్పి పొరపాటున విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వైపు వెళ్లుతున్న 20833నంబరు గల వందేభారత్ ట్రైన్ కిటికీ అద్దం పగులడంతో కేసు నమోదు చేసుకున్న ఆర్‌పీఎఫ్ పోలీసులు సంఘటన జరిగిన ప్రాంతంలో విచారించారు. కాగా, ఈసంఘటనకు పాల్పడింది హరిబాబు అని తెలియడంతో శనివారం సాయంత్రం హరిబాబు వద్దనున్న గులేరును సీజ్‌చేసి అతిడిని అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు తెలిపారు. కాగా, ఆహారంకోసం పిట్టలను గులేరుతో కొట్టబోతే అదికాస్తా గురితప్పి వందేభారత్ ట్రైన్‌కు తగిలిందని, తన తప్పేమి లేదని సదరు బాధితుడు హరిబాబు ఆవేదన వ్యక్తంచేశాడు.

## బలిజసంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా సోమేశ్వర్

*పాలకుర్తి, డిసెంబరు 31 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రం వీరశైవ లింగాయత్ బలిజ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన కడపల్ల సోమేశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘ రాష్ట్ర అధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్ నియామక పత్రాన్ని సోమేశ్వర్‌కు అందచేశారు. ఈసందర్భంగా సోమేశ్వర్ మాట్లాడుతూ బలిజ సామాజిక వర్గ యువత అభివృద్ధికి, విద్య, ఉపాధి కల్పనకు చిత్తశుద్ధితో కృషిచేస్తానని, బలిజ కులస్తులకు జాతీయస్థాయిలో ఓబీసీ రిజర్వేషన్ సాధనకోసం జరిగే పోరాటంలో ముందుంటానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం లింగాయత్ లింగ బలిజలను ఓబీసీ జాబితాలో చేర్చకపోవడం వల్ల విద్య, ఉపాధి అవకాశల్లో తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఐక్యతతోనే బలిజ సామాజిక వర్గ సమస్యల పరిష్కారం సాధ్యమని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు సోమేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్ పంపిణీ

*కొడకండ్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త :*

మండలానికి చెందిన లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా గవర్నర్ లయన్ వెంకటేశ్వరరావు సహకారంతో మండలానికి బాడీ ఫ్రీజర్ అందచేశారు. ఈ అవకాశాన్ని అవసరం వచ్చిన వారు ఉచితంగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పేరం రాము, సెక్రటరీ దోర్నం ప్రభాకర్, స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్, ఉపసర్పంచ్ రమేష్, గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, క్లబ్ సభ్యులు సుంకరనేని కోటేశ్వర్, దామెర రమేష్, జ్ఞానేశ్వరచారి, పెద్దపుడి ప్రసనకుమార్ చెన్న ఉపేందర్, మోడపల్లి సోమన్న పాల్గొన్నారు.



## బీఎస్‌పీ జిల్లా అధ్యక్షునిగా మడిపడిగ చంద్రశేఖర్

*జనగామ టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త :*



బీఎస్‌పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్ బహుజన సమాజ్‌పార్టీలో యువకులకు అత్యధికంగా ప్రాధాన్యత ఇస్తూ బీఎస్‌పీ జిల్లా అధ్యక్షునిగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం లింగాలఘణపురం మండల సిరిపురం గ్రామానికి చెందిన యువనాయకుడు, బహుజన వాది విద్యావంతుడు మడిపడిగ చంద్రశేఖర్‌ను రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షునిగా ఎంపికచేశారు. నూతనంగా ఎంపికైనా చంద్రశేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా నాయకత్వం ఏకగ్రీవంగా తనను ఎంపిక చేసినందుకు బీఎస్‌పీ రాష్ట్ర కమిటీకి, జిల్లాపార్టీ, రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ మండల కార్యకర్తకు, నాయకులు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బహుజన వాదులను గెలిపించడంకోసం నిరంతరం పనిచేస్తానని తెలియచేశారు. అనంతరం జనగామ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లానాయకులు జేరిపోతుల కుమార్, రాపాక శ్రీశైలం, ఇరుగు మహేందర్, నాగులపల్లి అశోక్, కల్వల దయాసాగర్, కొంపల్లి భిక్షపతి పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో శ్రీరాముని శోభాయాత్ర

*బచ్చన్నపేట, డిసెంబరు 31 ప్రభాతవార్త :*

శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలకేంద్రంలో అయోధ్యనుంచి వచ్చిన అక్షింతలను అన్ని గ్రామ కమిటీలకు అందచేయడం జరిగింది. ఈసందర్భంగా శోభాయాత్ర మండలకేంద్రంలోని చౌరస్తానుంచి చెన్నకేశవ ఆలయం వరకు నిర్వహించారు. యాత్రలో పెద్దసంఖ్యలో మహిళాభక్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తీర్థ క్షేత్ర ట్రస్టు జిల్లా ప్రతినిధి దొంతుల శేఖర్, మంచాల రవీందర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలకు ఈరోజుతో అక్షింతలు చేరాయని, గ్రామాల వారిగా జనవరి1నుంచి 15వ తేదీ వరకు వితరణ జరుగుతుందన్నారు. అన్ని మండల కమిటీలు గ్రామ కమిటీలు వేయడం జరిగింది. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొంటుండడం సంతోషదాయకం అన్నారు. ఈ కమిటీలు జనవరి 22వరకు పనిచేస్తాయన్నారు. కార్యక్రమాన్ని భక్తులు పెద్దఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొండి వెంకటరెడ్డి కొత్తపల్లి రాజయ్య, పెండెం నాగేష్, సద్దిసోమిరెడ్డి, పురాణం రాంబాబు, దొంతుల చంద్రమౌళి, ఏల కృష్ణ, పులిగిల్ల సుఖేష్, జూకంటి గణేష్ పాల్గొన్నారు.



## పోలీస్ క్రీడల్లో మహిళా కానిస్టేబుల్‌కు 3 బంగారు పతకాలు

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 31 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం త్రీటౌన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ రత్నకుమారి పోలీస్ సీనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో మూడు బంగారు పతకాలు సాధించారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఈ క్రీడల్లో ఆమె పాల్గొని పతకాలు సాధించడంతో త్రీటౌన్ సీఐ, ఎస్సైలు, పోలీసు సిబ్బంది అభినందించారు.

## ఘనంగా అయోధ్య అక్షింతల శోభాయాత్ర

**పాల్వంచ, డిసెంబర్ 31 – ప్రభాతవార్త:**

పాల్వంచ పట్టణంలో ఆర్‌ఎస్‌ఎస్, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో అయోధ్య అక్షింతల శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్వంచలోని బొల్లోరుగూడెంలో ఉన్న శిశుమందిర్‌పాఠశాల నుంచి టీటీడీ కల్యాణ మంటపం రోడ్, శాస్త్రీరోడ్, కిన్నెరసాని రోడ్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు అద్భుతమైనర శోభాయాత్ర జరిగింది. ఆకుల ఆనంద్, చిలుకూరి నాగేశ్వరరావు, లింబా నాయక్, భూక్యా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే పాయం

**అశ్వాపురం, డిసెంబర్31, ప్రభాతవార్త.**



ఎఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ గతనెల ఎన్నికల ప్రచారంలో భాగంగా మణుగూరులో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొనేందుకు వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు కళ్యాణపురం వద్ద ట్రక్కు బోల్తాపడిన ఘటనలో జగ్గారంకు చెందిన సోడె వెంకటేశ్వర్లు మృతిచెందగా 17మందికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను భద్రాచలం తరలించి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో మెరుగైన వైద్యసేవలు అందించారు. శనివారం సాయంత్రం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రమాదబాధితులను పరామర్శించి మృతుడి కుటుంబానికి 5లక్షల రూపాయలు గాయపడిన వారికి 4లక్షల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య ఎంపీపీ ముత్తినేని సుజాత జగ్గారం ఉపసర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముత్తినేని శ్రీనివాసరావు మాదినేని రాంబాబు బొబ్బల నాగేశ్వరరావు పొడియం అనిల్‌కుమార్ వలబోజు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెపా నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్‌గా పెండ్యాల యాదగిరి ముదిరాజ్



నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త

పట్టణంలోని మెపా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్‌గా పెండ్యాల యాదగిరి ముదిరాజ్‌ని నియమించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం మెపా ఎల్లవేళలా రాజకీయాలకు అతీతంగా పనిచేస్తుందని, ఇందులో సేవా గుణంలో ఉండాలే తప్ప రాజకీయ వేదికలుగా ముదిరాజ్‌లని వాడుకోరాదని, అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణముదిరాజ్ మాట్లాడుతూ నర్సంపేటలో అందరి కలుపుకొని మెపా ముదిరాజ్‌ల ఉన్నతి కోసం పని చేస్తుందని అని ఆ దిశగా ముందుకు వెళ్లాలని అన్నారు. అనంతరం కన్వీనర్‌గా ఎన్నిక అయిన యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ జాతి అభివృద్ధి కోసం నిరంతరం సేవా చేసానని, ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, ఉపాధ్యక్షులు దొంతరబోయిన నగేష్ ముదిరాజ్, సలహాదారులు పిట్టల కుమార్, డివిజన్ బాధ్యులు దోని చేరాలు, మెపా రాష్ట్ర నాయకులు నీరటి రాజు, సింగారపు రామకృష్ణ, దండు చిరంజీవి, కొక్కు నరసింహస్వామి, చెన్నారావుపేట మండల బాధ్యులు హంస వెంకటేశ్వర్లు, పెండ్యాల ప్రభాకర్, సదానందం, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్, రమేష్, చొప్పరి శోభన్, పెండ్యాల ప్రభాకర్, కాట గణేషన, కొక్కు రామ కృష్ణ, చింతకాయల రాజ్‌కుమార్, నిరంజన్‌స్వామి, యెడ సందీప్, పొన్నం కొమ్మయ్య, దండు రాజేందర్, మేక నవీన్, చెట్టుబోయిన నరసింహస్వామి, నెక్కొండ మండల బాధ్యులు గుంటుక రమేష్, దుగ్గొండి మండల బాధ్యులు చొప్పరి శోభన్, నల్లబెల్లి మండల బాధ్యులు రమేష్, ఖానాపూర్ మండల బాధ్యులు శివలతో పాటు వివిధ గ్రామాల ముదిరాజ్ పెద్దలు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను బేషరతుగా అమలు చేయాలి



నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త

ఓట్లు సీట్లు అధికారం ప్రజా సమస్యల పరిష్కారం కోసమేనని ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీను బేషరతుగా అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎంసిఐపి(యు) నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం అల్లి సాబ్ అధ్యక్షతన నర్సంపేట స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కోసం కృషి చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తక్షణమే అమలులోకి తీసుకురావాలని తద్వారా ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన పేరుతో జాప్యం చేయకుండా కుంటి సాకులతో సంక్షేమ పథకాలను అమలు చేయకుండా బేషరతుగా అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలని కోరారు. రైతు బంధు డబ్బులను తక్షణమే రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు దామ సాంబయ్య, జన్ను రమేష్, గటికె జమున, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# బూరుగు వీరన్న ఆశయ సాధన కోసం పోరాడుదాం



నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త

బూరుగు వీరన్న ఆశయ సాధన కోసం పోరాడుదాం అని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రన్న అన్నారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ సీనియర్ నాయకులు నర్సంపేట డివిజన్ కేంద్రంలోని సర్వాపురం గ్రామానికి చెందిన బూరుగు వీరన్న 10 రోజుల క్రితం అనారోగ్యానికి గురై అంబులెన్స్‌లో హాస్పిటల్‌కు వెళుతున్న క్రమంలో యాక్సిడెంట్‌కు గురై అకాల మరణం చెందడం విప్లవోద్యమానికి తీరనిలోటు అని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న అన్నారు. ఆదివారం నర్సంపేట డివిజన్ కేంద్రంలోని సర్వాపురంలో బూరుగు వీరన్న సంతాప సభ కొడెం సారంగం అధ్యక్షతన జరిగింది. బూరుగు వీరన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రన్న మాట్లడుతూ బూరుగు వీరన్న 34 సంవత్సరాలుగా విప్లవోద్యమ అభివృద్ధి కోసం తుదికంట పరితపించాడని తెలిపారు. ప్రజలంతా బూరుగు వీరన్న ఆశయ సాధన కోసం విప్లవోద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి అద్దూరి రాజు, కత్తుల కొమురన్న, బుచ్చన్న, జవహర్ లాల్, మనోహర చారి, రాజేందర్, శేఖర్, అల్లం నారాయణ, లక్ష్మి, రమ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## పలువురు దంపతులకు దుస్తుల పంపిణీ



చెన్నారావుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని సూరిపల్లి గ్రామంలో పలువురు దంపతులకు దాతలు ఆదివారం దుస్తుల పంపిణీ చేపట్టారు. శ్రీ మహాలక్ష్మి గణపతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్‌వి నాగేశ్వరరావు, రామారావు, శ్రీనివాస్, రాంబాబుల ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన పల్లెపోతుల లక్ష్మీ నరసయ్య చెన్నారావుపేట ఎస్సై శ్రీనివాస్ చేతుల మీదుగా 58 మంది దంపతులకు చీరలు, పంచలను అందించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ 12వ వార్డు కౌన్సిలర్ చిట్యాల జనార్దన్ రావు, గ్రామ సర్పంచ్ సింగారపు గీత భాస్కర్, ఉపసర్పంచ్ చుక్క అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతిరాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



దుగ్గొండి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన వంగపెల్లి రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మృతిరాలి కుటుంబాన్ని నాయిబ్రాహ్మణ సేవ సంఘం మండల శాఖ అధ్యక్షుడు యాదగిరి, సుధాకర్, కుమార్, వెంకన్న, రాజు పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు యాదగిరి రాములు, శ్రీరాముల సంపత్, కార్యదర్శి రాజు, కోశాధికారి యాదగిరి మధు, కమిటీ సభ్యులు యాదగిరి కర్ణాకర్, రాంబాబు, గోవర్ధన్, సుదర్శన్, నరేష్, కుమారస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## అతి వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దు



నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో స్థానిక సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐలు చరణ్, రాజులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ, ద్విచక్ర పై వేళ్లే వాహన దారులకు అవగాహన కల్పిస్తూ అతి వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్‌లు రమేష్, మహేష్, శ్రీనివాస్ మరియు హోంగార్డులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఎస్సీ హాస్టల్ భూమిని కబ్జా చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ హాస్టల్ ప్రహరిని గోడను కూలగొట్టి హాస్టల్ భూమిని కబ్జా చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య ఒక ప్రకటణలో తెలిపారు. ముఖ్యంగా నెక్కొండ ఎస్సీ హాస్టల్ పిల్లలు లేక మూతపడినందునా దాన్ని అదునుగా భావించిన వ్యక్తులు హాస్టల్ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించడం దురదృష్టకరమని తెలుపు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే గత 10 సంవత్సరాల కిందట మూతపడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్‌లను వాటి భూములను పరిరక్షించే నాథుడు లేక కబ్జాకు గురి అవుతున్నాయి. కావున జిల్లా స్థాయి అధికారులు హాస్టల్ భూములను కబ్జా కాకుండా పరిరక్షించాలని కోరారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

దుగ్గొండి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ పరమేష్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయన్నారు. ప్రతి ద్విచక్ర వాహనందారుడికి ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ ఆర్‌సి బుక్‌లు ఉండాలన్నారు. వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌లు ఐలయ్య, శ్రీనివాస్, రంజిత్ కుమార్, అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# చిత్తశుద్ధితో పనిచేసి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

## పట్టణంలో ఐఎన్‌టియుసి బైక్ ర్యాలీ

*భూపాలపల్లి, డిసెంబర్31, ప్రభాతవార్త*

చిత్తశుద్ధితో పనిచేసి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలో ఆదివారం ఐఎన్‌టియుసి ఆద్వర్యంలో బైక్ ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించారు. పట్టణంలోని ఐఎన్‌టియుసి కార్యాలయం నుండి ప్రధాన రోడ్డులో బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహంకు పూలమాల సమర్పించిన అనంతరం ఎంఎల్ఎ గండ్ర సత్తన్న మాట్లాడుతూ సింగరేణి ఎన్నికల్లో గని కార్మికులకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా దశలవారిగా అమలు చేయటం జరుగుతుందన్నారు. సింగరేణి కార్మికులు ఎదుర్కోంటున్న సమస్యలను గుర్తించి యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ పసునూటి రాజేందర్, రత్నం సమ్మిరెడ్డి, బేతెల్లి



మధుకర్‌రెడ్డి, హుస్సేన్, రఘుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.
రాములు, బొడ్డు అశోక్, బుర్ర కోంరయ్య

## ఇకనైనా ఆలయంపై రాజకీయం చేయకండి

*భూపాలపల్లి, డిసెంబర్31, ప్రభాతవార్త*



ఆలయంపై రాజకీయం చేసిన నాయకులకు కోర్టు తీర్పు చెంపపెట్టుగా తీర్పు ఇచ్చిందని భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి మంజూర్‌నగర్ శ్రీ వెంకటేశ్వరాస్వామి ఆలయం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం నిర్మించిన ఆలయంపై కొంత మంది నాయకులు రాజకీయం చేయటం సబబు కాదని, రాజకీయాలకు ఆలయం వేదిక కాదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని స్థాయి అధికారుల కనుసన్నల్లో ఆలయ నిర్మాణం చేపట్టిన విషయం విధితమే అని ఇటీవల అధికారులు ఇచ్చిన నోటీసులను స్వాగతిస్తూ హైకోర్టులో అప్పీల్ చేయగా ఇటీవలే చట్టపరంగా ఎటువంటి అవాంతరాలు లేవని తీర్పు ఇచ్చిందని అన్నారు. ఇప్పటికైన క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తర్వాత నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పరమైన కోణాలను రాజకీయంగా ఎదుర్కోవాలే తప్ప ఆలయంపై ఎటువంటి రాజకీయాలు వద్దు అని హితవు పలికారు.

## ఆదర్శ పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

*భూపాలపల్లి, డిసెంబర్31, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని సుభాస్‌కాలనీ ఆదర్శ సహకార సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. పట్టణంలోని రామాలయం ఆవరణలో జరిగిన కార్యవర్గ సమావేశంకు గౌరవ సలహాదారులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగింది. సంఘం గౌరవ అద్యక్షులుగా గోరంటల విక్రమ్‌సేన, అద్యక్షులుగా కొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దుబాసి రాజయ్య, ఉపాద్యక్షులుగా చీకటి తిరుపతి, గుండేటి రమేష్, సహాయ కార్యదర్శులుగా కౌట్ల అశోక్‌కుమార్, వావిలాల మహేందర్, కోశాధికారిగా కూచన కిషన్ ప్రసాద్, ప్రచార కార్యదర్శిగా తాళ్ల రంజిత్, కార్యవర్గ సభ్యులుగా బూర్ల రమేష్, మామిడాల లక్ష్మణ్, పాసికంటి శ్రీనివాస్, సంగం రవీందర్, గౌరవ సలహాదారులుగా ఎలగొండ రాజేంద్రప్రసాద్, కుసుమ క్రిష్ణమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలీ సంఘం అద్యక్షులు గోనే భాస్కర్, ప్రధాన కార్యదర్శి భీమనాదుని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పడిపూజ కార్యక్రమంలో పాల్గోన్న ఎంఎల్ఎ గండ్ర సత్తన్న

*భూపాలపల్లిరూరల్, డిసెంబర్31, ప్రభాతవార్త*



భూపాలపల్లి రూరల్ మండలం నాగారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్య క్రమంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్తనారా యణరావు హాజరై పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాపడిపూజలతో ఎంతగానో శుభాలు జరుగుతాయని, దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. గ్రామంలో తలపెట్టిన ఆలయ నిర్మాణంకు తన వంతు సహకారం అందిస్తామని ఎంఎల్ఎ ప్రకటించారు.



## ప్రజలు ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి

**-న్యూసెన్స్ చేస్తే అరెస్టు చేసి జైలుకు పంపుతాం**

**-మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31 ః**

నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ప్రశాతంగా జరుపుకోవలని మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఎవరైనా నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో రోడ్డుపై న్యూసెన్స్ చేసిన, ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన వారిని చట్ట ప్రకారం వారిని అరెస్టు చేసి జైలుకు పంపుతామన్నారు. అర్ధరాత్రి తర్వాత ఎవరైనా రోడ్డు సంచరిస్తే చర్యలు ఉంటాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని తల్లిదండ్రులు పిల్లలకు ముఖ్యంగా మైనర్లకు బైక్‌లు, కార్లు ఇవ్వవద్దన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అతివేగంగా వాహనాలు నడిపినా, ట్రిపుల్ రైడింగ్ చేసిన కేసులు నమోదు చేస్తామని, ఇందుకు ప్రత్యేకంగా బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. న్యూ ఇయర్ ఈవెంట్లకు పోలీసు శాఖ అనుమతి లేదని ఎవరై నిబంధనలు ఉల్లంఘించి ప్రవర్తించిన వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మణుగూరు సబ్ డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

## ప్రజాపాలన సభల వద్ద కరోనా మాస్కులు పంపిణీ చేయాలి



**పాల్వంచ, డిసెంబర్ 31 – ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభల వద్ద కరోనా మాస్కులు పంపిణీ చేయాలని డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్, కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు వైద్యాధికారులను కోరారు. ఈ మేరకు ఆయన వికలాంగుల కాలనీ సభ వేదిక వదనద నుంచి డీఎంహెచ్‌వో శిరీషతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రజాపాలన సభలకు వందలాది మంది ప్రజలు, లబ్దిదారులు హాజరవుతున్నారని, దేశంలో తిగిరి కరోనా ప్రబలుతున్న తరుణంలో ఒకే చోట అందరూ గుమికూడటం వల్ల కరోనా వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. సెంటర్ల వద్ద విధిగా మాస్కులు, శానిటైజర్లు వాడాలన్నారు.

## ఘనంగా నాయగనాయ పశుర కార్యక్రమం



**పాల్వంచ, డిసెంబర్ 31 – ప్రభాతవార్త:**

పాల్వంచలోని శ్రీరామాలయ భజన మందిరంలో ఆలయ వేద పండితులు గోపాలకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా నాయగ నాయ పశురం ఉత్సవాన్ని నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచే గోపికలతో కూడి గోదాదేవి కృష్ణమందిరమున ఉన్నటువంటి మందిర ద్వారమునకు, భక్తులకు పసుపు, కుంకుమ, గంధం, అక్షతలు, పుష్పలతో పూజించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రజినికుమారి, చలువాది ప్రకాష్, బచ్చు హరీష, నాగ, తేజ, నిర్మల, స్రవంతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజా పాలన మొదలైంది

## -జాతీయ కాంగ్రెస్ ఆదివాసి వైస్‌చైర్మన్, రాష్ట్ర చైర్మన్ బెల్లయ్యనాయక్



మహబూబాబాద్, ప్రభాతవార్త ప్రతినిధి,
మహబూబాబాద్,డిసెంబర్31,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన మొదలైందని 25రోజుల్లోనే ప్రజాస్వామ్యం అంటే ఎంటో చూపించామని వందరోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని జాతీయ కాంగ్రెస్ ఆదివాసి వైస్‌చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఆదివాసి చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఖజానా మొత్తం దొంగలు ఎత్తుకుపోయినట్లు బిఆర్ఎస్ నాయకులు ఎత్తుకుపోయారని విమర్శించారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ నాయకులు చేసిన అరాచకాలు, దోపిడిలను బయటపెట్టి అభివృద్ధితో ముందుకు పోతామన్నారు. 10సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి కూడా రేషన్‌కార్డు అందివ్వలేదని మండిపడ్డాడు. ప్రజలను తప్పిదారి పట్టించేందుకు బిఆర్ఎస్ కుట్ర చేస్తుందని కేసిఆర్‌పాలనలో అమరుల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిల అమలుకు గ్రామస్థాయిలో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన వారి ఆకాంక్షలు నెరవేరుస్తామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 17లోక్‌సభ స్థానాలను పక్కాగా గెల్చుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్సిసెల్ రాష్ట్ర నాయకులు తిప్పర్తి శ్రీధర్, బోడ రవినాయక్, ఒబిసి మండల అధ్యక్షుడు ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మేకల శివయాదవ్, దేవ్‌సింగ్, పరుశురాం, యుగేందర్, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకు కృషిచేయడం అభినందనీయం




గార్ల, డిసెంబర్31 ప్రభాతవార్త:

నిరుపేదలకు చేయూతను అందించాలనే లక్ష్యంగా గండి సీతారాంగౌడ్, గీత దంపతులు జస్టఫర్ లివింగ్ సొసైటీ అనే సంస్థను స్థాపించి గత కొన్నిసంవత్సరాలుగా సమాజసేవకు అంకితం కావడం అభినందనీయమని ఎస్సై ఎన్.జీనత్‌కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గప్రసాద్, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, సొసైటి వైస్‌చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధి బాలికల పాఠశాలలో సంస్థ వ్యవస్థాపకులు గండి సీతారాములు గీత ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సై ముఖ్య అతిధిగా పాల్గొని వారితో కలిసి విద్యార్థినీలకు ప్యాడులు, నోట్‌బుక్స్, పెన్నులను పంపిణి చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు చదువుకు పేదరికం అడ్డుకాదని కష్టమైన ఇష్టంగా చేసుకొని పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని సూచించారు. సమాజ సేవలో తమవంతు కృషి చేస్తున్న దాతలను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్‌లో సమాజసేవలో విధిగా భాగస్వాములై పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం సంస్థ వ్యవస్థాపకులు గండి సీతారాములు గీత దంపతులు అతిధులను శాలువాలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో విధులు నిర్వర్తించి బదిలిపై వెళ్ళిన ఎస్సై బాణోత్ వెంకన్న, కాంగ్రేస్‌పార్టి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జవ్వాజి శ్రీనివాస్, కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారిణి ఉషారాణి, ఉపాద్యాయులు, విదార్థినీలు, తదితరులున్నారు.

# సంక్షోభం నుండి.. సంక్షేమ బాట పుస్తకావిష్కరణ



మహబూబాబాద్ రూరల్, ,ప్రభాతవార్త

సామాజిక సమస్యలపై నిరంతరం పోరాడుతూ విమర్శనాత్మక దృష్టితో రచనలు చేసేవారే నేడు ఉత్తమ కవులు, రచయితలుగా గుర్తింపు పొందుతారని అటువంటి రచయితలకే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తుందని డాక్టర్ డోలి సత్యనారాయణ అన్నారు. ఆదివారం బహుజన సాహిత్య వేధిక ఆధ్వర్యంలో స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో సంక్షోభం నుండి.. సంక్షేమ బాట పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. సయ్యద్ ఖుర్షిద్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సామాజిక చైతన్యం తో కూడిన రచనలు, గత నాలుగు దశాబ్ధాలుగా చేస్తున్న రచయిత కోమాకుల సీతారాములు అన్నారు. నేడు సామాజిక బాధ్యత కలిగిన రచనలు చేయాల్సిన అవసరముందని అటువంటి రచనలు చేస్తున్న సీతారాములు అభినందనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వీరన్న, మద్దెర్ల రమేష్, కొమిరె వెంకన్న, వెంకట్రాంనర్సయ్య, బండారు శ్రీనివాసరావు, వెంకన్న, నాగేశ్వర్‌రావు, నవాబ్, ఇమామ్, రాజు, రాజేందర్, రహీముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజీఎం శ్రీనివాసకు ఘన సన్మానం

ఇల్లందు,అర్బన్,డిసెంబర్31, ప్రబాతవార్త:

ఇల్లందు ఏరియాలో ఏజీఎంగా పనిచేసి పదవీ విరమణ పొందిన పంజాల శ్రీనివాసు దంపతులను జీఎం కార్యాలయంలో జీఎం జాన్‌ఆనంద్,జీఎంకార్యాలయ సిబ్బంది వారిని ఆదివారం ఘనంగా సన్మానించారు. జీఎం మాట్లాడుతూ, శ్రీనివాసు వివిధ హోదాల్లో వివిధ ఏరియాల్లోపనిచేసిన అయన నేడు ఏజీఎం స్థాయికి ఎదిగి పదవీ విరమణ పొందటం అబినందననియమన్నారు.అయన శేష జీవితం సుఖ,శాంతులతో, ఆయు,ఆరోగ్యాలతోనిండు నూరేళ్ళు జీవించాలని అ భవంతున్న ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.అనంతరం జీఎం కార్యాలయం అధికారులు,సిబ్బంది పూలమాలు,శాలువాలతో ఘనంగ సత్కరించారు.




మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు


## రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న బిజెపి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,డిసెంబర్31,ప్రభాతవార్త

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేసిందని సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం ఇస్లావత్ జోగియా అధ్యక్షతన జరిగిన మండల పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతను కాపాడడమే తమ ద్యేయమన్నారు. దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు వాహపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులన్ని ఏకం కావాలని పిలుపునిచ్చారు. మనోన్వాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, పోరెడ్డి వెంకన్న, ఎం.డి యాకుబ్, చేపూరి గణేష్, నాగేళ్లి సురేష్, బుర్ర వెంకన్న, శేషం ప్రశాంత్, మచ్చ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామిని దర్శించుకున్న బెల్లయ్యనాయక్



కురవి,డిసెంబర్31,ప్రభాతవార్త

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మొక్కుకున్న జాతీయ కాంగ్రెస్ ఆదివాసి వైస్‌చైర్మన్, రాష్ట్ర చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ఆదివారం కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మహబూబాబాద్‌లోని అనంతాద్రి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. త్వరలో భద్రాచలం సీతారామచంద్ర స్వామిని, ములుగు సమ్మక్క సారలమ్మలకు కూడా మొక్కులు చెల్లిస్తానని తెలిపారు. ఆయ వెంట ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, బోడ రవినాయక్, యుగందర్‌రెడ్డి, దేవ్‌సింగ్, అజ్మీర రవినాయక్, మంగిలాల్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## ఎస్సైను కలిసిన సిపిఐ నాయకులు

గార్ల, డిసెంబర్31 ప్రభాతవార్త:

నూతన ఎస్సైగా పదవీబాధ్యతలు చేపట్టిన నిమ్మతోట జీనత్‌కుమార్‌ను ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, పోతుల నరసింహరావు, మాగంలోకేష్ నాయకులు ఎస్సైను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

### రెడ్‌స్టార్ బ్లడ్‌డోనర్స్ క్లబ్ ఆద్వర్యంలో:

రెడ్‌స్టార్ బ్లడ్‌డోనర్స్ క్లబ్ ఆద్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్బంగా క్లబ్ కన్వీనర్ సిహెచ్ కొండల్‌రావు, కోకన్వీనర్ వంగూరి ప్రణయ్ కృష్ణ,లు మాట్లాడుతు ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్రెండ్లీపోలీస్ విధానాన్ని ప్రజలకు చేరువచేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సభ్యులు కొండయ్య, వి.శ్రీను, చందు, నరేష్, రణధీర్, మహేష్, వినీత్, తదితరులున్నారు.

# నయాజోష్‌తో 'చే' యూతనిస్తాం...!

### కొత్త ఏడాదిలో అర్హులందరికీ 6గ్యారంటీలు
### రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం,డిసెంబర్ 31, ప్రభాతవార్త :** తెలంగాణలోని ప్రతి మహిళా మహాలక్ష్మీగా ఉండాలని... రైతన్నలందరికీ భరోసా ఇవ్వాలని... గృహాలన్నీ 'జ్యోతి'తో వెలగాలని ప్రతీ కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చాలని.... అంతర్జాతీయ స్థాయిలో విద్యారంగం వికసించాలని, ఆరోగ్య ధీమా దక్కాలని, వృద్దులు, వికలాంగులు, వితంతువులందరికీ 'చే' యూతనివ్వాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటీలు నయా జోష్‌తో అర్హులందరికి చేర్చేందుకు సిద్దంగా ఉన్నామని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరికి 2024నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. అర్హులెవ్వరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా పథకాలన్నీ వారి చెంతకే చేరేలా పారదర్శకపాలనను అందిస్తామని హామీ ఇచ్చారు. నూతన ఏడాదిల ప్రతి ఒక్కరి మోములో చిరునవ్వు చూడాలనేదే కాంగ్రెస్ లక్ష్యమని పేర్కొన్నారు.

# హోరాహోరీగా నెహ్రూకప్ క్రికెట్ పోటీలు



**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న నెహ్రూ కప్ తాళ్ళూరి భారతీదేవి స్మారక అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో క్రికెట్ పోటీలు హోరా హోరీగా సాగుతున్నాయి. ఆరవ రోజైన ఆదివారం చందు లెవెన్, సన్‌స్టార్ జట్లు గెలుపొందాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌స్టార్ జట్టు నిర్ణీత 16 ఓటర్లలో తిమ్మిది వికెట్లు కోల్పోయి 122 పరుగులు సాధించారు. ఈ జట్టులోని కారం ఉదయ్‌కిరణ్ 15 బంతుల్లో 25 పరుగులు, సతీష్ 11 బంతుల్లో 18 పరుగులు సాధించారు. 123 పరుగుల



విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన బ్రాండ్ డాట్ పాల్వంచ జట్టు 90 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. ఈ మ్యాచ్‌లో సతీష్‌కు మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ప్రముఖ వ్యాపారవేత్త కటుకూరి ప్రభాకర్ గుప్తా అందజేశారు.

మధ్యాహ్నం జరిగిన రంఎడవ మ్యాచ్‌లో పోలీసు లెవెల్ జట్టుపై చందు లెమన్ భద్రాచలం జట్టు గెలుపొందింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన చందు లెవెన్ భద్రాచలం జట్టు నిర్ణీత 18 ఓటర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 147 పరుగులు సాధించారు. ఈ చెట్టులోని శివనాయక్ 20 బంతుల్లో 25 పరుగులు సాధించారు. 148 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన పోలీసు లెవెన్ జట్టు రెండు బంతులు మిగిలి ఉండగా 143 పరుగులకు అంతా అవుట్ అయ్యారు. ఈ జట్టులోని జీ.వినోద్ మూడు సిక్స్‌లు, ఐదు ఫోర్లు సాయంతో 23 బంతుల్లో 48 పరుగులు, ఎన్.రుద్ర 35 బంతుల్లో 33 పరుగులు సాధించగా, చందు లెవెన్ భద్రాచలం జట్టు బౌలర్ సన్నీ మూడు ఓవర్లలో 25 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీయడంతో అతనిని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. ఈ అవార్డును భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రామకృష్ణ, సీనియర్ పాత్రికేయులు బీ.వీ.రమణారెడ్డి చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమళ్ళ బాలయోగి, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కన్వీనర్ ఎస్.కే.సలీం, ఆర్గనైజింగ్ సెక్రటరిలు గుమ్మలూరి శ్రీనివాసరావు, బాలమురళీకృష్ణ, కోశాధికారి కుంచాల సదానందం(సిద్దు), గౌరవ సలహాదారులు ఎస్కే అజీం, కుంచాల రాజారాం, సహాయ కార్యదర్శులు న్యాయవాది పామరాజు తిరుమలరావు, చందు, పాషా, లల్లూ, రామకృష్ణ, ప్రసాద్. ఏ.భిక్షంరావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

### వైద్యులు అనిల్ కుమార్

**పినపాక, డిసెంబర్ 31, ప్రభాతవార్త** పేదలకు వైద్యం ఉచితంగా అందించే ఉద్దేశంతో మారుమూల పల్లెలకు కూడా ప్రభుత్వ వైద్యుల చేత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యసేవలు అందించడం జరుగుతుందని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అనిల్ కుమార్ కోరారు. మండల పరిధిలోని సుభాష్ చంద్ర నగర్ వలస గుత్తి కోయ గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలో రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి మందులు అందజేశారు. అనంతరం వైద్యులు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ నివాసం పరిసరాలను



పరిశుభ్రతతో ఉంచుకుంటూ వ్యక్తిగత ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాజా, మానేశ్వరి, నాగార్జున్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.




## మండల కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శిగా అనీల్

*నెల్లికుదురు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



మండల కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శిగా మండలంలోని నైనాల గ్రామానికి చెందిన అకుల అనీల్‌ను నియమించినట్లు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లుతో కలిసి నియామకం పత్రాన్ని అందచేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా అనీల్ మాట్లాడుతూ....తన నియామకానికి సహకరించిన ఎన్‌ఎస్‌యుఐ మండల అధ్యక్షులు సాగర్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు యాసం యాకయ్య,ఆకుల వెంకన్న,దండంపెల్లి సైదులుకు కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మిని కళ్యాణం

*నెల్లికుదురు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

తొర్రూరు మండలంలోని సన్నూరు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కేసముద్రం మాజీ ఎంపిపి వెంకటస్వామి,బాగ్యలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం స్వామి వారి మిని కళ్యాణోత్సవ వేడుకను నిర్వహించారు.కాగ స్వామి వారి కళ్యాణాన్ని మాజీ ఎంపిపి దంపతులు శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో నిర్వహించిన ఓ శుభకార్యక్రమం అనంతరం కళ్యాణం నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ వేడుకలో కుటుంబ సబ్యులు మాధవస్వామి, భాస్కర్, రాఘవేంద్రస్వామి,స్పందన,స్వప్న,జూహ్నవిలతోపాటు పలువురు బందువులు పాల్గొన్నారు.



## నవదంపతులకు ఎంపి కవిత ఆశీర్వాదం

*నెల్లికుదురు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

మండలంలోని మేచరాజుపెల్లి గ్రామానికి చెందిన మహబాద్ ఎంపి మాలోతు కవితమ్మ అభిమాని నక్క హరీష్ ఇటీవల ప్రేమవివాహం చేసుకున్న నేపద్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో ఎంపి కవితక్కను కలిసి దంపతులు అశీర్వాధం తీసుకున్నట్లు ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ డైరెక్టర్ కొయ్యేడి వెంకన్న తెలిపారు.

# మట్టెవాడలో అంతర్‌జిల్లాస్థాయి క్రీడోత్సవాలు

**గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

మండలంలోని మట్టెవాడ గ్రామంలో అక్కడి కొమురంభీం యూత్ ఆధ్వర్యంలో ఈనెల (జనవరి) 10 నుండి మూడు రోజుల పాటు ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు యూత్‌క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం క్రీడోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ క్రీడోత్సవాలలో కబడ్డీ, వాలీబాల్ క్రీడలు నిర్వహించడంతో పాటు సాంస్కృతిక పోటీలు పోటీలు ఉంటాయని సభ్యులు తెలిపారు. అదేవిధంగా అంతర్ మండల స్థాయి (మానుకోట, కొత్తగూడ, గంగారం, గూడూరు, బయ్యారం మండలాలు) షటిల్ క్రీడలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల నుండి క్రీడాకారులు పెద్ద సంఖ్యలో ఈ క్రీడోత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. క్రీడోత్సవాల



ప్రారంభానికి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే మురళీనాయక్‌ల చేతుల మీదుగా ప్రారంభిస్తారని తెలిపారు. వీరితో పాటు జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి హాజరవుతారని తెలిపారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం సంధ్యసూర్యనారాయణ, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు లింగాల కిరణ్‌కుమార్, యూత్ అధ్యక్షుడు ఈసం రమేష్, వీరస్వామి, అనిల్, ఆనంద్‌కుమార్, నరేష్, ప్రవీణ్, హరీష్ పాల్గొన్నారు.




## చర్ల తండావాసికి ఓయు డాక్టరేట్

**గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



మండలంలోని గుండెంగ శివారు చర్లతండాకు చెందిన బోడ వంశీ నాయక్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పిహెచ్‌డి పట్టా సాధించాడు. యూనివర్సిటీ హైదరాబాద్ నుండి 2016లో ఎంఫిల్ పూర్తి చేసిన వంశీనాయక్ ఆ తర్వాత ఉస్మానియా యూనివర్సిటీలో 'తెలంగాణ రాష్ట్రంలో గిరిజన అభివృద్ధి విధానం-ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల అధ్యయనం' అనే అంశంపై సీనియర్ ప్రొఫెసర్ ఎవి సతీష్‌చంద్ర పర్యవేక్షణలో పరిశోధన చేసి గ్రంథం సమర్పించాడు. అందుకుగాను యూనివర్సిటీ వంశీనాయక్‌ను డాక్టరేట్ పట్టాకు ఎంపిక చేసింది. సంబంధిత వివరాలను ఆదివారం ఆయన విలేకరులకు తెలిపారు.

# మంత్రి సీతక్క ను కలిసిన వజ్జ సురేందర్



**కొత్తగూడ డిసెంబర్ 31 ప్రభాతవార్త**

వేలుబెల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి తోపాటు గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వజ్జ సురేందర్ హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)ను మర్యాదపూర్వకంగా ఆదివారం కలిసి శాలువ కప్పారు. గిరిజన సంక్షేమ రాష్ట్ర ఉపాధ్యాయ అధ్యక్షుడి గా ఎన్నికైన వజ్జ సురేందర్ కు మంత్రి సీతక్క శాలువ కప్పి అభినంధించారు. గిరిజన ఉపాధ్యయ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయనకు మంత్రి సూచించారు. వారి వెంట కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్ ఉన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీకి సన్మానం



**కేసముద్రం, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

పట్టణంలోని అమీనాపురంలోని భూనీలా సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీ నూతన కార్యవర్గ ఎన్నిక ఇటీవల జరగగా నూతన కమిటీని ఆదివారం సన్మానించారు. వాకర్స్‌క్లబ్ ప్రతినిధులుగా ఉన్న ఓలం మురళి, బచ్చు పరమేశ్వర్, కోయగూర యాకుబ్‌రెడ్డి, అంబటి మహేందర్‌రెడ్డిలు కమిటీ ప్రతినిధులుగా ఎంపిక కాగా వాకర్స్‌క్లబ్‌కు చెందిన రోహిణి శ్రీను ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓలం రాజేశ్వర్‌రావు, కృష్ణమూర్తి, చిదురాల వసంతరావు, దామరకొండ ప్రవీణ్, బండి సంపత్‌కుమార్, రామాచారి, రాము, సతీష్, సందీప్, వెంకటేశ్వర్లు, గిరి, రవి పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్ఐ శ్రీధర్

**ఓదెల, ప్రభాత వార్త:**



సదాశయ ఫౌండేషన్ గత 15 సంవత్సరాలుగా అవయవ, శరీర, నేత్రదానాలతో పాటు ఇతర అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న క్రమంలో ఆదివారం సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఓదెల రామాలయం లో ఉదయం 10 గంటల నుండి పిల్లల, నవజాత శిశువుల ప్రత్యేక నిపుణులు డాక్టర్ జి. ప్రవీణ్ (ఎంబిబిఎస్ గాంధీ) ఎండి, (పిడియాట్రిక్) ఏఎంసి, పిజిపిఎన (బూస్టమ్ యూనివర్సిటీ) శ్రీకృష్ణ పిల్లల హస్పటల్ జమ్మికుంట వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో అవసరమైన మందులను ఉచితంగా ఇచ్చి రక్త పరీక్షలు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ..... ఓదెలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ పిల్లల హస్పటల్ డాక్టర్ జి. ప్రవీణ్ బృందానికి అవయవ శరీర నేత్రదానంతో పాటు పర్యావరణ పరిరక్షణ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న సదాశయ ఫౌండేషన్ ఓదెల డాక్టర్ భీష్మాచారి బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఉప సర్పంచ్ కుమార్, అర్ఎంపి అధ్యక్షులు తిరుపతి, కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ సతీష్, సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, బసంత నగర్ ప్రతినిధి కనకయ్య, ఓదెల ప్రతినిధులు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, బి. సంతోష్, కె. మల్లేశం, కె. వెంకటేశ్వర్లు, కె. ప్రసాద్, యం. సారంగం, డా. నిఖిల్, జె. నవీన్, శ్రీకృష్ణ హస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు సత్యం, రాజేందర్, పిఆర్ఓ శ్యాం తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా రమేష్

**కేసముద్రం, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



కేసముద్రం నాయిబ్రాహ్మణసేవా సంఘం పట్టణ అధ్యక్షుడిగా జంపాల రమేష్ ఎన్నికయ్యాడు. మండలంలోని కలవల గ్రామానికి చెందిన రమేష్‌ను ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు జంపాల విక్రమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడులింగాలనర్సయ్య, కార్యదర్శి లింగాల సుధాకర్, అంజయ్య, సుదర్శన్, రాజు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ నూతన ఎస్టీపీ ఏర్పాటు చేయడం శుభపరిణామం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి సంస్థ నూతన 17ఎంఎల్‌డి ఎస్టీపీ ఏర్పాటు చేయడం శుభపరిణామమని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు పేర్కొన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2 ఇంక్లయిన్ వద్ద నిర్మించ తలపెట్టిన సీజవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు ఆదివారం రోజున ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు మద్దెల దినేష్, రేణికుంట్ల నరేంద్ర, మండల శ్రీనివాస్, అనిల్ కుమార్ తదితరులు నిర్మాణ పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా ఇప్పటికైనా రామగుండం నగర పాలక సంస్థ సింగరేణి యాజమాన్యంను ఆదర్శంగా తీసుకొని రామగుండం, మల్కాపూర్‌లో రెండు ఏర్పాటు చేయాలని, మాజీ ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్లనే ఎస్‌టిపిల ఊసే లేదని, కేవలం మా నిరంతర పోరాటం వల్ల సింగరేణి యాజమాన్యం స్పందించి ట్విన్ సిటీస్‌కు సరిపోయేంత సామర్థ్యంతో కూడిన అతి పెద్ద 17ఎంఎల్‌డి ఎస్‌టిపిని సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేయడం ముఖ్యంగా ఆర్జీ 1 జెం, డైరెక్టర్ పా ప్రత్యేక చొరవ తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

**దుగ్గొండి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ పరమేష్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయన్నారు. ప్రతి ద్విచక్ర వాహనందారుడికి ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ ఆర్‌పి బుక్‌లు ఉండాలన్నారు. వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌లు ఐలయ్య, శ్రీనివాస్, రంజిత్ కుమార్, అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందిన భారతదేశం బిజెపి సంకల్పం

**-కేంద్రమంత్రి బిఎల్ వర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

అభివృద్ధి చెందిన భారతదేశం బిజెపి సంకల్పం అని కేంద్రమంత్రి బిఎల్ వర్మ అన్నారు.ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి కేంద్ర సహకార శాఖ మరియు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ బిఎల్ వర్మ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.మొదటగా మంత్రి ప్రజలతో కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కి బాత్ కార్యక్రమం వీక్షించారు.అనంతరం విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర సభలో మాట్లాడారు.ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేసన్స్ కు చెందిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సమాచార మెటీరియల్‌ను కేంద్ర మంత్రి శ్రీ బిఎల్ వర్మ ఆవిష్క రించారు. అనంతరం వివిధ శాఖల, బ్యాంకుల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌లను సంద ర్శించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బిఎల్ వర్మ మాట్లాడుతూ ప్రధానమంత్రి వ్యవ సాయం చేసే రైతులకు ఎకరానికి 2వేల రూపా యలు ఇస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో లాక్‌డౌన్ ఉన్న సమ యంలో గరీబ్ వాళ్లకు జీరో బ్యాలెన్స్ ఉన్న పేదలకు నెలకు 500 చొప్పున పంపిణీ చేశారు.కాంగ్రెస్ వాళ్లు ఫ్రీ వాక్సిన్ ఇవ్వలేరు అని అంటే మోడీ రెండు డోసుల వాక్సి న్‌ను పూర్తిగా ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. మోడీ చాంద్రాయన్ 3 కోసం శాస్త్రవెత్తలకు భరోసా ఇచ్చారన్నారు.ప్రపంచం మెంచు కునేలా చంద్రా యాన్ విజయవంతం అయింది. బాలికల కోసం సూకన్య యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష యోజన ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టా రన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి హనుమ కొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ మంత్రి డాక్టర్ విజయ రామారావు, బిజెపి నాయకులు కొలను సంతోష్ రెడ్డి, దేశిని సదానందం గౌడ్, తాల్లపెల్లి కుమారస్వామి, మరేపల్లి రామచంద్రారెడ్డి, జైపాల్ రెడ్డి, తోపుచేర్ల మధుసూధన్ రావు, హన్మకొండ జిల్లా ఎల్‌డీఎం శ్రీనివాస్, వరంగల్ జిల్లా ఎల్‌డీఎం రాజు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ కళ్యాణ్, కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లీసిటీ అధికారి శ్రీధర్ సూరునేని ఐఐఎస్ ఎన్‌వైకెఎస్ అధికారి అన్వేష్, డిఐవో వాణీ శ్రీ, వివిధ బ్యాంకులకు చెందిన ఉన్నతాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన సేవలు అందించాలి

మొదటి పేజి తరువాయి :

కోవిడ్ వ్యాప్తి దృష్టిలో పెట్టుకుని ఎంజీఎంలో నివారణ చర్యలకు వైద్యులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. డిసెంబర్ 21వ తేదీ నుంచి 170 కోవిడ్ వైద్య పరీక్షలు నిర్వహించగా, 29 మందికి పాజిటివ్ వచ్చిందన్నారు. ఇందులో 10 మంది రోగులు ఆస్పత్రిలో చేరి ఇద్దరు డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. గతంలో పోలిస్తే కోవిడ్ వ్యాధికి ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. అలాగని నిర్లక్ష్యం వహించకూడదని, కోవిడ్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఆస్పత్రిలో 100 ఆక్సిజన్ బెడ్స్, మూడు ఆక్సిజన్ ట్యాంకులు సిద్ధంగా ఉంచామన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరాతో పాటు ప్రత్యా మ్నాయంగా ఐదు జనరేటర్లు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. ఆస్పత్రిలో 14 ఆపరేషన్ థియేటర్లలో మూడు పనిచేయడం లేదని, వాటిని తొలగించి పేషంట్ల అటెండెంట్‌ల కోసం షెడ్స్, టాయి లెట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకో వాల న్నారు. టీఎస్ఎంఐడీసీ ద్వారా ఆస్పత్రిలో జరుగు తున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలన్నారు.

**మందుల కొరత ఉండొద్దు**

ఎంజీఎం ఆస్పత్రిలో మందుల కొరత ఉండొద్దని, రోగులకు కావలసిన మందులు ఉచితంగా అందించాలని ఆదేశించారు. రక్షిత మంచినీటి అందించడంతో పాటు క్రిటకల్ కేర్ యూనిట్ల దగ్గర ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయా లన్నారు. ఎంజీఎంలో ఇంజనీరింగ్ వ్యవస్థలో ఇబ్బందులు ఏర్పడుతున్న దృష్ట్యా పరిష్క రించేందుకు గాను ఒక బయో ఇంజనీర్‌ను అవుట్ సోర్సింగ్‌పై నియ మించాలని ఆదేశించారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా జరగాలని, అందుకు నిత్యం పర్య వేక్షించా లని తెలిపారు. ఆస్పత్రి ఆదాయ వనరులు పెంచుటకు చర్యలు తీసుకో వాలని, అందులో భాగంగా అద్దె చెల్లించని దుకాణదారులకు నోటీసులు జారీచేసి వసూలు చేయాలన్నారు. ఆస్పత్రిలో ఉన్న 100 లీటర్ల కెపాసిటీ జనరేటర్లకు నెలకు అవసరమైన 700 లీటర్ల డీజిల్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలో వైద్యఆరోగ్యశాఖ మంత్రితో సమావేశమై ఆస్పత్రి అభివృద్ధి మరింత మెరుగైన సౌకర్యాలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమా వేశం నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్షలో ఎంజీఎం సూప రింటెండెంట్ చంద్రశేఖర్, కేఎంసీ ప్రిన్సిపల్ మోహన్ దాస్, టీఎస్ఎంఐడీసీ ఎస్ఈ దేవేంద్ర కుమార్, విద్యుత్ డీఈ మల్లికార్జున్, ఆర్ఎంఓ మరళి పాల్గొన్నారు.



# మేడారంలో ముందస్తు మొక్కులు

**-భక్తులతో కిటకిటలాడిన దేవతల గద్దెలు**

**-గుంతల రోడ్లుపై అవస్థలు పడిన వాహనదారులు**

**-దేవతలను దర్శించుకున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకన్న**

మేడారం, ప్రభాతవార్త :



మహాజాతర సమీపిస్తుంది. పొరుగు రాష్ట్రాల నుండి వేలాదిమంది మేడారాన్ని సందర్శి స్తున్నారు. ఈ సారి ముందస్తునే మొక్కులు చెల్లించు కుంటున్నారు. జాతర సమయంలో కోట్లాది మంది భక్తులకు రద్దీగా ఉంటుందని భావించిన పొరుగు రాష్ట్రాల భక్తులు వాహన దారులు వస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో తరలివచ్చిన భక్తులతో గద్దెలు నిండు కున్నాయి. కొబ్బరిబెల్లంతో భక్తులు దేవతలను సందర్శించి మొక్కులు ఇచ్చారు. గద్దెల ముందు చిలకలగుట్ట రోడ్డు, ఐటిడిఏ క్యాంపు ఆఫీసు రోడ్డంతా భక్తులతో నిండింది. దేవతల దర్శనానికి ముందుగా జంపన్న వాగును సంద ర్శించి మహిళలు, పిల్లలు వ్యాపారస్తులు నీళ్ళల్లో మునిగి పుణ్య స్నానాలు చేశారు. కళ్యా ణకట్టలో తల నీలాలను సమర్పించు కుంటున్నారు. అధి కారులు మాత్రం పట్టించుకున్న దాఖ లాలు లేవంటు న్నారు.

**-దేవతలకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మొక్కులు**

మేడారాన్ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకన్న కుటుంబసమేతంగా దర్శించుకుని మొక్కులు ఇచ్చారు. పూజారి జగ్గారావు, శాలువాతో సన్మానించి అమ్మవార్ల ప్రసాదం చీర, సారె సమర్పించారు. గద్దెలపై భక్తుల రద్దీ ఉన్నప్పటికి ముఖ్యమైన అధికారులు ఆదివారం సెలవు కావడంతో సందర్శించడం గమనార్హంగా ఉంది. బస్సులతో కిటకిటలాడాయి. సాగునీటి ఏర్పాట్లు



లేక ఇబ్బందులు పడ్డారు. ఆదివారమే కాకుండా ప్రతి రోజు భక్తుల రద్దీ పెరుగుతూ వస్తుంది. మేడారం అంతా జనసంద్రంగా మారుతుంది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసేందుకు నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. పారి శుధ్య పనులు కూడా చేయడం లేదంటున్నారు.



## మానుకోట ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

మహబూబాబాద్,డిసెంబర్31,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా ప్రజలందరు కొత్త సంవత్సరంలో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, వారు చేపట్టిన పనులన్ని నిర్విఘ్నంగా, విజయవంతంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఐనవోలు జాతర సమీక్షలో మంత్రి కొండా సురేఖ

మొదటి పేజి తరువాయి :



ఐలోని జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.అధికారుల పనితీరులో మార్పు రావాలని అన్నారు.జాతర ప్రాంగణంలో చెత్త చెదారం లేకుండా పరిశుభ్రతగా ఉండేలా చూడాలని అన్నారు.జాతరకు వచ్చే భక్తలు క్యూలైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారు.జాతరలో వృద్ధులకు, మహిళలకు, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని అన్నారు.జాతరలో భక్తులు ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే అత్యవసర సేవలు అందించేందుకు మూడు అంబు లెన్స్‌లు ఏర్పాటు చేయాలన్నారు.హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలి, కరెంట్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. గతంలో జాతర కంటే మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకో వాలని ఆదేశాలు జారీ చేశారు.

## నీలాల తోగు గొత్తికోయగూడెంలో ప్రజాపాలన

**-కుప్పలు తెప్పలుగా సమస్యలు**

**-త్వరిత గతిన పరిష్కరిస్తానని అదనపు కలెక్టర్ శ్రీజ హామీ**

మేడారం, ప్రభాతవార్త :



నీలాల తోగు గొత్తికోయగూడెంలో ప్రజా పాలన కార్యక్రమం జరిగింది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండల కేంద్రానికి దూరంగా అడవుల్లో ఉంటున్న గొత్తికోయలు పలు సమస్యలను ప్రజా పాలనలో తెలిపారు. ఏనాడూ మా గూడెంకు అధికారులు సందర్శించలేదు. ఇప్పుడే మీరు వస్తే మీ వెంట వచ్చారని తెలిపారు. గొత్తికోయ గిరిజనులు సమర్పించిన అర్జీలను పరిశీలించారు. తప్పకుండా పరిశీలించి పరిష్కరిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. మరోసారి మీ గూడెంకు నేనే వస్తాను. మీరు అధైర్యపడవద్దని సూచించారు. ప్రధానంగా తాత్కాలిక రోడ్డును వేసేందుకు చర్యలు చేపడతామన్నారు. తాడ్వాయి మండలం బయ్యక్కపేట గ్రామానికి సమీప అడవుల్లో ఉంటున్న మీ సమస్యలను అర్జీల ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. పక్క ఇండ్ల నిర్మాణాన్ని మొదటగా ఆలోచన చేసి రేషన్‌కార్డుల పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు. చీకట్లో ఉండకుండా కరెంటు సరఫరా ఉండే విధంగా చూడాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. వైద్యసదుపాయం కోసం పస్ర ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలను మెరుగుపరుస్తాం. లేకపోతే కొడిశెల ఆసుపత్రి వైద్యులు మొబైల్ క్యాంపు నిర్వహిస్తారు. వ్యాధులు రాకుండా మెరుగైన వైద్యం చేస్తారని అన్నారు. పోయిన ఏడాది గర్భిణీ మహిళ ప్రసూతి కోసం కొడిశెల వైద్యులు వచ్చారు. జిల్లా వైద్యులు అలెం అప్పయ్య మాకు చేదోడు, వాదోడుగా నిలిచి ప్రాణాలు కాపాడారని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్‌రావు, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, పాల్గొన్నారు.